# మనం
## ఖమ్మం
### భద్రాద్రి కొత్తగూడెం-మహబూబాబాద్

ఆదివారం | 05 | మార్చి | 2023 | పేజీలు : 14






# మెగా జాబ్ మేళా

## ప్రారంభించిన మంత్రి పువ్వాడ



**ఖమ్మం, మార్చి 4(మనం న్యూస్) :** జెఎన్‌టియు(హెచ్) ఆధ్వర్యంలో చేపట్టిన మెగా జాబ్ మేళాకు మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ , ఎంపీ వద్దిరాజు రవిచంద్ర హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నేడు ఖమ్మం విజయ ఇంజనీరింగ్ కళాశాలలో మొత్తం 35 కంపెనీల ద్వారా తమ తమ సంస్థలో వివిధ హోదాల్లో 3వేల ఉద్యోగాలు కల్పించడం శుభపరిణామం అన్నారు. ఒట్టం అధ్వర్యంలో విజయ కళాశాల మంచి కార్యక్రమం చేపట్టిందని అందుకు కళాశాల యాజమాన్యాన్ని మంత్రి పువ్వాడ అభినందించారు .తెలంగాణ రాష్ట్రం ఉద్యోగ కల్పనలో ముందుందన్నరు. రాష్ట్రంలో ఐటీ రంగం ద్వారా ప్రత్యక్షంగా 5.50 లక్షల ఉద్యోగాలు, పరోక్షంగా మరో 5లక్షలు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడం జరిగిందన్నారు. మునుపెన్నడూ లేని విధంగా కేటిఆర్ గారు ఐటీ శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టినప్పటి నుండి రాష్ట్రంలో అనేక పరిశ్రమలు, ఐటీ కంపెనీ ల ద్వారా ఉపాధి లభించిందన్నారు. గతంలో వ్యవసాయ రంగంలో కేవలం చాలిచాలని బియ్యం ఉత్పత్తి చెయ్యగా నేడు ఎవరు ఊహించని రీతిలో మన రాష్ట్రం 3కోట్ల టన్నుల వడ్లు ఉత్పత్తి చేసి దేశానికే అన్నం పెట్టే స్థాయికి చేరిందన్నారు.

## మహిళా దినోత్సవం నాడు

# వంద ఆరోగ్య మహిళా కేంద్రాలు ప్రారంభం



**ఖమ్మం, మార్చి 4 (మనం బ్యూరో) :** మహిళలు వ్యాధుల బారిన పడకుండా వారికి ముందస్తుగా పరీక్షలు నిర్వహించి తగిన చికిత్స అందించేందుకు ప్రభుత్వం మార్చి 8న మహిళా దినోత్సవం నాడు వంద ఆరోగ్య మహిళ కేంద్రాలను ప్రారంభించనుందని, ప్రతి మంగళవారం ఈ కేంద్రాలలో మహిళలకు పరీక్షలు నిర్వహించి తదుపరి చికిత్స అందించేందుకు చర్యలు తీసుకుంటారని రాష్ట్ర ఆర్థిక, వైద్య, ఆరోగ్య శాఖల మంత్రి తన్నీరు హరీశ్ రావు అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ఆర్థిక, వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి హరిష్ రావు, రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, రాష్ట్ర సీఎస్ శాంతికుమారి లతో కలిసి ఆరోగ్య మహిళ, సిపిఆర్ శిక్షణ, కంటి వెలుగు, వడ్డీ లేని రుణాలు, తదితర అంశాల పై 9లో...

## యువత బలిదానాలతో

# తెలంగాణ సిద్ధించిందని మర్చిపోయారా...?

- కొత్త రాష్ట్రం ఏర్పడితే నిరుద్యోగులకు ఉద్యోగాలు వస్తాయన్న కలలు కల్లలయ్యాయి
- మాటల గారడితో యువతను తెలంగాణ ప్రభుత్వం మోసం చేస్తుంది
- సొల్లు మాటలకే పరిమితమైన సర్కారు
- రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో యువత మద్దతు శీనన్నకు కావాలి
- నిరుద్యోగుల పక్షాన పోరాడుతున్న రైటాఛాయిస్ ఛైర్మన్ మెండెం కిరణ్ కు అభినందనలు
- ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి



**సత్తుపల్లి, మార్చి 4 (మనం న్యూస్) :** యువత బలిదానాలతో... మేధావుల ఆత్మహుతితో... అనేక మంది యోధనయోధులు శ్రమ, కృషితో తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందనే విషయాన్ని తెలంగాణ ప్రభుత్వం మర్చిపోయింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే యువతకు ఉద్యోగాలు వస్తాయని... నిరుద్యోగ భృతి అందుతాయని కన్న కలలు కల్లలుగానే మిగిలిపోయాయి... ఎన్నికలు వచ్చినప్పుడు నోటిఫికేషన్లు రావడం పరిపాటిగా మారిపోయింది. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన దగ్గర నుంచి ఇప్పటి వరకు ఎన్ని పోస్టులకు నోటిఫికేషన్లు ఇచ్చాం... ఎంతమందికి అపాయింట్ మెంటు ఆర్డర్లు ఇచ్చాం అనే విషయాన్ని తెలంగాణ ప్రభుత్వం ఒకసారి ఆత్మపరిశీలన చేసుకోవాల్సిన పరిస్థితి ఎంతైనా ఉందని ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. సత్తుపల్లి నియోజకవర్గంలోని ఎంఆర్ గార్డెన్స్ లో రైటాఛాయిస్ ఛైర్మన్ మెండెం కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో సెమినార్ నిర్వహించారు. ఈ సెమినార్కు ముఖ్యఅతిథిగా హాజరైన పొంగులేటి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా నిరుద్యోగులకు ఒరిగిపోయిందేమి లేదన్నారు. తల్లిదండ్రులు, గురువులు, తోబుట్టువులు కన్న కలలు నేరవేర్చాలని నిరుద్యోగులు తాపత్రాయపడుతుంటే ఆ కలలను కల్లాలుగానే ఈ రాష్ట్ర ప్రభుత్వం ఉంచుతుందని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పుడు సుమారు 80వేల ఖాళీలు ఉండగా, ప్రస్తుతం ఆ సంఖ్య లక్షకు దాటిందని అయినా వాటి భర్తీకి రాష్ట్ర ప్రభుత్వం పూనుకోకపోవడం సిగ్గుచేటన్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో యువత 9లో...

# బాల కార్మికులు, బాల్య వివాహాలపై మండల స్థాయి అవగాహన సదస్సు

**బోనకల్, మార్చి 4 (మనం న్యూస్) :** మండలంలో బాల కార్మికులు లేకుండా, బాల్య వివాహాలు జరగకుండా చేయడం ద్వారా బోనకల్ ను చైల్ ఫ్రెండ్లీ మండలంగా తీర్చిదిద్దడంలో ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి బోడేపూడి వేణుమాధవ్ అన్నారు. బోనకల్ లోని మండల వనరుల కేంద్రంలో శనివారం జరిగిన బాల కార్మికులు మరియు బాల్యవివాహాలపై ఎఫర్ట్ సంస్థ సి ఆర్ వై (చైల్ రైట్స్ అండ్ యు) సంస్థ సహకారంతో ఏర్పాటు చేసిన మండల స్థాయి కాన్వర్జెన్స్ మీటింగ్ లో ఆయన పాల్గొని ప్రసంగించారు. బాబా సాహెబ్ అంబేద్కర్ చెప్పినట్లు ప్రతి ఒక్కరికి కూడా విద్య, వైద్యం అనేవి మానవ జీవితానికి చోదకశక్తిలా పనిచేస్తాయని, ఈ రెండు రంగాలలో బోనకల్ మండలంలో బాలల హక్కుల కోసం పనిచేస్తున్న ఎఫర్ట్ సంస్థని ప్రత్యేకంగా అభినందించారు. ప్రతి కుటుంబ సభ్యులు తమ పిల్లలు మంచి స్థాయిలో ఎదగాలని కోరుకావాలని, వారిని మంచి స్థాయిలో నిలబెట్టేలా సరైన నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. ఇప్పుడున్న రోజుల్లో ఆడపిల్లలు అన్ని రంగాల్లో దూసుకుపోతున్నారని అలాంటి పిల్లల భవిష్యత్తును కేవలం వివాహం ద్వారా నాశనం చేయకూడదని అట్లాంటి పరిస్థితుల్లో ఎవరైనా పిల్లలు ఇబ్బందులు గురైనట్లయితే ఇలాంటి స్వచ్ఛంద సేవా సంస్థలకు లేదా 100 లేదా 1098 నెంబర్లను సంప్రదించాలని తెలియజేశారు. బాలల చేత ఎలాంటి పనులు చేయించకుండా వారి బాల్యం పాఠశాలలో ఉండేలా వారి యొక్క సర్వతో ముఖాభివృద్ధికి ప్రతి ఒక్కరూ పాటుపడాలని సూచించారు. అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ చందర్ మాట్లాడుతూ పిల్లలు తమ యొక్క బాల్యాన్ని సంతోషంగా పాఠశాలలో గడపాలని, అలా కాకుండా పిల్లలను ఏదైనా పనిలో చేర్పించినట్లయితే పనిలో చేర్చుకున్న వారు శిక్షార్హులు అవుతారని తెలిపారు. ఈ బోనకల్ మండలంలో బాల కార్మికులు లేరని, ఒకవేళ అలాంటి స్థితిలో ఉన్న బాలలను ఎవరైనా చూసి నట్లయితే తమను సంప్రదించవచ్చని అన్నారు. మండల విద్యాశాఖ అధికారిని ఇందిరా జ్యోతి మాట్లాడుతూ పిల్లలందరూ క్రమం తప్పకుండా పాఠశాలకు వెళ్తున్నారా లేదా అనేది ప్రతి తల్లిదండ్రులు గమనించాలని మరీ ముఖ్యంగా ఈ రోజుల్లో తరచుగా ఎన్నో సంఘటనలు జరుగుతున్నాయని అలాంటి సంఘటనలు మన కుటుంబాలలో జరగకుండా ఉండాలంటే ప్రతి తల్లి తండ్రి పాఠశాలకు వచ్చిన తర్వాత అదేవిధంగా పాఠశాల నుండి ఇంటికి వచ్చిన తర్వాత పిల్లలు ఏం చేస్తున్నారు



చదువుకుంటున్నారా లేదా అనే విషయాలను క్షుణ్ణంగా పరిశీలించాలని అన్నారు. అలా పరిశీలించకుండా తల్లిదండ్రులు సెల్ ఫోన్లలోనూ లేదా టీవీ సీరియల్స్ లోనూ మునిగినట్లయితే మనం చేస్తున్నటువంటి పనులనే పిల్లలు అనుకరించే ప్రమాదం ఉంది కాబట్టి పిల్లలు చదువుకునే సందర్భానికి తగ్గట్టుగా వారికి కొంత సమయం కేటాయించి వారిని చదువు వైపు ప్రోత్సహించేలా మన చర్యలు ఉండాలని అలా ఉన్నట్లయితేనే పిల్లలు చదువుపై మక్కువ కనబరుచుకొని కనబడుచుకోవడం వల్ల బాల కార్మికులు గాని బాల్య వివాహాలు గాని జరగకుండా ఉండటానికి అవకాశం ఏర్పడుతుందని అన్నారుహెల్త్ డిపార్ట్మెంట్ సూపర్వైజర్ స్వర్ణ మాట్లాడుతూ పిల్లలకు ఎటువంటి అనారోగ్య సమస్యలు గురైన లేదా ఎవరైనా గమనించిన తమ విభాగాన్ని సంప్రదించాలని తమ విభాగం నుండి ప్రతి గ్రామంలో ఆశా కార్యకర్తలు ఏఎన్ఎంలు ఉన్నారని వారి సేవలను ఎప్పుడైనా వినియోగించుకోవచ్చని తెలియజేశారు.ఎఫర్ట్ సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ కే విజయ్ కుమార్ మాట్లాడుతూ తమ సంస్థ క్రై( చైల్ రైట్స్ అండ్ యు) అనే సంస్థ సహకారంతో బోనకల్ మండలంలో అన్ని గ్రామాలలో బాలల హక్కుల కోసం పాటుపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమాలలో భాగంగా గ్రామస్థాయిలో విసిపిసిలను, సిబిఓలను, ఏర్పాటు చేసి అవగాహన కార్యక్రమాలు చేస్తున్నామని, మండలంలో బోనకల్, ముష్టికుంట్ల, జానకిపురం, కలకోట, గోవిందాపురం గ్రామాలలో యాక్టివిటీ లెర్నింగ్ సెంటర్లను స్థాపించి పాఠశాల కు వెళ్ళే పిల్లలకు జీవన నైపుణ్యాలను నేర్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ డిపార్ట్మెంట్ సూపర్వైజర్లు దానయ్య, రాజ్యలక్ష్మి, మండల సమాఖ్య అధ్యక్షురాలు సోని, పారా ఎన్జీవో కోఆర్డినేటర్ సౌజన్య, ఉదయ్ కుమార్, ఎఫర్ట్ సంస్థ కోఆర్డినేటర్ సురేష్, సభ్యులు కరుణ, రాణి, నరసమ్మ, అరుణ, స్వాతి, బుజ్జి, మౌనిక, లాల్ బి, వివిధ గ్రామాల సిబివో సభ్యులు, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# వీధి కుక్కల బారి నుండి రక్షించేందుకు చర్యలు చేపట్టాలి

## – డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు

**పాల్వంచ టౌన్, మార్చి 4 (మనం న్యూస్) :** తెలంగాణ రాష్ట్రాన్ని కుదిపేస్తున్న వీధి కుక్కల సంచారాన్ని నిలిపేలా, ప్రజలను రక్షించేందుకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు.స్థానిక ఎండిఓ కార్యాలయంలో శనివారం మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ మడివి సరస్వతి అధ్యక్షతన జరిగింది ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ కుక్కలు కరవడం వలన అనేక మరణాలు, గాయాల బారిన పడుతున్నారని వాటిని నివారించేందుకు చర్యలు చేపట్టాలన్నారు.రానున్న వేసవిని దృష్టిలో పెట్టుకుని గ్రామీణ నీటి సరఫరా విభాగం శాఖ( ఆర్డబ్ల్యూఎస్) త్రాగునీటి బెడద లేకుండా చర్యలు చేపట్టాలన్నారు.గ్రామాల ప్రజా ప్రతినిధులు,అధికారులు తమ ప్రాంతాల్లో తరచుగా పర్యటిస్తూ ప్రజల సమస్యలు తెలుసుకుని,వాటి పరిష్కారానికి కృషి చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో ఎంపీపీ మడివి సరస్వతి, జడ్పిటిసి సభ్యులు బరపటి వాసుదేవరావు,ఎంపీడీవో రవీంద్ర ప్రసాద్, మండల పంచాయతీ అధికారి నారాయణ, రెవిన్యూ డిప్యూటీ తహసిల్దార్,పలువురు ఎంపీటీసీలు,సర్పంచులు,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలి

## – కాంగ్రెస్ ఎస్టి సెల్ మండల అధ్యక్షుడు బానోత్ శ్రీనివాస్‌రావు

**బోనకల్, మార్చి 4 (మనం న్యూస్) :** రోజురోజుకీ పెరిగిపోతున్న గ్యాస్ సిలిండర్ ధరలను వెంటనే తగ్గించాలని, కాంగ్రెస్ పార్టీ,ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు బానోత్ శ్రీనివాసరావు, డిమాండ్ చేశారు, ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ, కరోనా ప్రభావంతో ఆర్థిక ఇబ్బందులతో శతమతవుతున్న పేద ప్రజలకు పెరిగిన గ్యాస్ ధరలతో తీవ్ర ఇబ్బందులు పడతున్నారని, వ్యవసాయం కూడా అంతంత మాత్రంగా ఉండడంతో, ఉపాధి లేక ఇంటి వద్ద ఉంటున్న సామాన్య ప్రజలకు ప్రభుత్వాలు ఆసరాగా ఉండాల్సింది పోయి ప్రజలకు ఆర్థికంగా ఇబ్బందులు గురిచేస్తున్న, ప్రభుత్వాలకు ప్రజలు చరమ గీతం పాడే రోజులు అతి దగ్గరలోనే ఉన్నాయని,బీజేపి, బిఆర్ఎస్ పాలనను ప్రజలు గమనిస్తున్నారని,పేద ప్రజలకు అండగా ఉండే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని .పెంచిన ధరలను వెంటనే తగ్గించాలని,లేని పక్షంలో మోడీ సర్కారు కు అన్ని విధాలుగా గుణపాఠం చెబుతామని హెచ్చరించారు.రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల వారీగా రిలే నిరహార దీక్షలు చేపడుతామని హెచ్చరించారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయం నుంచి గ్యాస్ సబ్సిడీ డబ్బులు ప్రజల అకౌంట్లో జమ అవుతున్న కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రజలకు సంబంధించిన సబ్సిడీ డబ్బులు కూడా కాజేస్తున్నారని ఎంతో గొప్పగా పరిపాలిస్తున్నామని చెప్పుకునే బిజెపి ప్రజల పాలిట రాబంధువులుగా మారారని అన్నారు. వెంటనే గ్యాస్ సబ్సిడీ అకౌంట్లో వేయాలని,పేదలను మోసం చేస్తే భవిష్యత్తులో బిజెపి పాలకులకు ప్రజలు తగిన బుద్ధి చెప్తారని అన్నారు



# పేదలకు అండ తెలుగుదేశం పార్టీ

## – ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంతో తమ్ముళ్లో రెట్టింపు ఉత్సాహం

## – టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం

**మధిర, మార్చి 4 (మనం న్యూస్):** మధిర మున్సిపల్ టౌన్ టీడీపీ ఆధ్వర్యంలో ఒకటో వార్డు జిలుగుమాడు నందు ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మధిర నియోజకవర్గ కోఆర్డినేటర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం పాల్గొని మాట్లాడుతూతెలుగుదేశం పార్టీ పాలనలోనికి వచ్చినప్పటి నుండి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లో టీడీపీ పాలనలో ముఖ్య మంత్రులుగా ఎన్టీఆర్, చంద్రబాబు చేపట్టిన సంక్షేమ అభివృద్ధి పథకాలను వివరిస్తూ ముద్రించినకరపత్రాలను ఇంటింటి కి వెళ్లి నాయకులు కార్యకర్తలు ప్రజలకు వివరించాలని ప్రమాద భీమా భద్రత కూడిన పార్టీ సభ్యత్వాలను నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా చేర్పించి తెలంగాణ రాష్ట్ర తెలుగుదేశం పార్టీని బలోపేతం చేయాలని అందుకే ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని రాష్ట్రపార్టీ చేపట్టిందని వివరించారు జరగ బోయే రాష్ట్ర అసెంబ్లీ ఎన్నిక లలో పోటీ చేయడానికి సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ప్రజలు టీడీపీ అభ్యర్థులను గెలిపించటాని ఆసక్తిగా ఉన్నారని తెలియజేసారు ప్రజలే దేవుళ్ళు సమాజమే దేవాలయం అనే సిద్ధాంతంత నినాదంతో ఎన్నికలలో దిగాలని అన్నారు స్వర్గీయ నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీని 1982లో స్థాపించి అనంతకాలంలోనే అధికారంలోకి వచ్చి,తెలుగువారి ఆత్మగౌరవాన్ని దేశ నలుగు నలుచెరుగు ల , సాటారని , అనేక ప్రజా సంక్షేమ పథకాలు తీసుకొచ్చారని వాటిలో కొన్ని ముఖ్యంగా కిలో బియ్యం రెండు రూపాయలు పటేల్ పట్వారి వ్యవస్థ రద్దు రైతులకు కరెంటు ఆర్స్ పవర్ కు



50 రూపాయలు, జనతా వస్త్రాలు, మహిళలకు ఆస్తుల సమాన హక్కు చట్టసభల్లో 33% అవకాశాలు అనేక జనరంజక పథకాలను ప్రవేశపెట్టి అమలు చేశారని, తెలియజేశారు.అలానే చంద్రబాబుగారు ఆత్మవిశ్వాసం అనే నినాదంతో పాలన అందించి అభివృద్ధికి పట్టాభిషేకం గావించారని అన్నారు టీడీపీ పాలనలో వాగ్దానాలను అవినీతి రహితంగా అమలు చేశారని ప్రభుత్వ ఖజానా నష్టపోని రీతిలో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని స్పష్టం చేశారు. నేటి బిఆర్ఎస్ పాలనలో ప్రజల ఆశలు ఆడియాసలు అయ్యాయన్నారు టీడీపీకి అత్యంత అనుకూల వాతావరణం తయారయిందన్నారు. ఈ కార్యక్రమంలో మధిర టౌన్ కన్వీనర్ మల్లాది హనుమంతరావు, రాష్ట్ర నాయకులు చేకూరి శేఖర్ బాబు, వార్డు కౌన్సిలర్ విజయమ్మ, కాశీ రావు, నాయకులు వేల్పుల కొండ, కృష్ణమూర్తి గారు, ఐ టి డి పి అధ్యక్షులు అనుమోలు సతీష్, మరియు ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సహాయం అంటే రోటరీ గుర్తుకు వస్తుంది

## – రోటరీ సహాయ గవర్నర్ ల శిక్షణా శిభిరాన్ని ప్రారంభించిన మాజీ మంత్రి తుమ్మల

**భద్రాచలం, మార్చి 4 (మనం న్యూస్) :** నిస్సహాయకులకు సహాయం అంటే రోటరీ గుర్తుకు వస్తుందని మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఉభయ తెలుగు రాష్ట్రాలకు చెందిన రోటరీ ఇంటర్నేషనల్ సంస్థ సహాయ గవర్నర్ ల శిక్షణా శిబిరాన్ని ప్రారంభించిన అనంతరం మాజీ మంత్రి తుమ్మల మాట్లాడుతూ మాట్లాడుతూ 2023,24 సంవత్సరానికి రెండు తెలుగు రాష్ట్రాల్లో విస్తరించి ఉన్న రోటరీ ఇంటర్నేషనల్ జిల్లా 3150 గవర్నర్ గా భద్రాచలం పట్టణానికి చెందిన డా.బూసిరెడ్డి శంకర్ రెడ్డి నియామకం కావడం చాలా సంతోషమని, రోటరీ సేవల ద్వారా ఏజెన్సీ ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందని ఆశిస్తున్నానని తుమ్మల ఆశాభావం వ్యక్తం చేశారు.అనంతరం రోటరీ ఇంటర్నేషనల్ 3150 జిల్లా గవర్నర్ డా.శంకర్ రెడ్డి మాట్లాడుతూ భవిష్యత్ లో మరిన్ని రోటరీ సేవలను మారుమూల గ్రామాలలో సైతం విస్తరణ కొరకు భద్రాచలం పుణ్యక్షేత్రంలో సహాయ గవర్నర్ లకు మూడు రోజులు శిక్షణ తరగతులు ఏర్పాటు చేశామని, మొదటి కార్యక్రమం భద్రాచలం శ్రీసీతారామచంద్ర స్వామివారి సన్నదిలో నిర్వహించాలని ఇక్కడ శిక్షణ తరగతులను ఏర్పాటు చేసామని డాక్టర్ బూసి రెడ్డి శంకర్ రెడ్డి తెలిపారు.



# పేదవారు ఉన్నత విద్యను ఉచితంగా అభ్యసించి ఉన్నతంగా ఎదగాలనేది ప్రభుత్వం సంకల్పం

**– రాష్ట్రంలోని 26,065 ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్య**
**– ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మార్చేందుకే ప్రభుత్వం అత్యధికంగా నిధులు వెచ్చించింది**
**– ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్ కొరకు విజ్ఞప్తులు పెరుగుతున్నాయి**
**– దశల వారీగా డిజిటల్ విద్యా విధానం ప్రవేశపెడతాం**
**– దశల వారీగా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఆధునీకరణ – రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్**

**ఖమ్మం, మార్చి 4 (మనం బ్యూరో) :**
రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కోసం తీసుకొచ్చిన పథకం మన ఊరు–మన బడి/మన బస్తి–మన బడి అని, అందులో భాగంగా అన్ని ప్రభుత్వ పాఠశాలలలో అన్ని మౌళిక సదుపాయాలు కల్పించి అభివృద్ధి చేయడం జరుగుతుందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. శనివారం మన బస్తి – మన బడి కార్యక్రమంలో భాగంగా ఖమ్మం నగరం 53వ డివిజన్ ఎన్ఎస్ సి కాలనీలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో రూ. 57.38 లక్షలతో చేపట్టిన అభివృద్ధి పనులను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలోని 26,065 ప్రభుత్వ, స్థానిక సంస్థల పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్య, నమోదు, హాజరుతో పాటు వారు తమ పాఠశాల విద్యను ఎలాంటి ఆటంకాలు లేకుండా కొనసాగించేందుకు వసతులు కల్పిస్తున్నామని పేర్కొన్నారు. ప్రతి పేదవారు ఉన్నత విద్యను ఉచితంగా అభ్యసించి జీవితంలో ఉన్నతంగా ఎదగాలని ప్రభుత్వం సంకల్పించిందని మంత్రి పేర్కొన్నారు. ఖమ్మం నగరంలో ఇంకా 16 ప్రభుత్వ పాఠశాలలో పనులు కొనసాగుతున్నాయని అతి త్వరలో వాటిని పూర్తి చేసి వినియోగంలోకి తెస్తామని ఆయన తెలిపారు. ఇప్పటికే నిర్దేశించిన పాఠశాలలు పూర్తి అయ్యాయని, అందులో విద్యార్థులు అద్భుతంగా విద్యను అందుకుంటున్నారని, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలకు పంపిస్తున్నారని, ఇంగ్లీష్ విద్యను అందించడంతో తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ఇటీవలి కాలంలో ప్రభుత్వ పాఠశాలలో అడ్మిషన్ కొరకు తనకు విజ్ఞప్తులు పెరుగుతున్నాయని, ఆయా తల్లిదండ్రులు తమ పిల్లలకు పాఠశాలలో అడ్మిషన్ కోసం అడిగినపుడు మనసుకు చాలా సంతోషంగా అనిపిస్తుందని ఆయన అన్నారు. దశల వారీగా డిజిటల్ విద్యా విధానాన్ని ప్రవేశపెట్టి, విద్యార్థుల అభ్యసన సామర్థ్యాన్ని పెంచాలని ప్రభుత్వం భావిస్తోందని, దీనికోసమే మన ఊరు–మన బడి/మన బస్తి–మన బడి పథకాన్ని తీసుకొచ్చి అమలు చేస్తోందన్నారు. దశల వారీగా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఆధునీకరణ, స్కూళ్లలో 12 రకాల మౌళిక సదుపాయల కల్పనకు పటిష్ట చర్యలు చేపట్టామని, గ్రామీణ ప్రాంతాలలో ఈ స్కీమ్ను మన ఊరు–మన బడి పేరుతో అమలు చేస్తుండగా, పట్టణ ప్రాంతాలలో మన బస్తి–మన బడి పేరుతో అమలు చేస్తున్నామన్నారు. ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మార్చేందుకే తెలంగాణ ప్రభుత్వం విద్యావ్యవస్థ పై అత్యధికంగా నిధులు వెచ్చించిందన్నారు. తొలుత ప్రభుత్వ, స్థానిక సంస్థలకు చెందిన పాఠశాలలో ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తోందని, ఆయా పాఠశాలలో నీటి సౌకర్యంతో పాటు టాయిలెట్లు, విద్యుద్దీకరణ, తాగునీటి సరఫరా, విద్యార్థులు,



సిబ్బందికి సరిపడే ఫర్నీచర్ అందించడం, పాఠశాలలు మొత్తం నవీకరించడం, మరమ్మత్తులు చేయడం, కిచెన్లు ఏర్పాటు, డైనింగ్ హాళ్లు, శిథిలమైన గదుల స్థానంలో కొత్త క్లాస్ రూలు ఏర్పాటు చేయడం, డిజిటల్ విద్య వంటి వాటిని అమలు చేస్తోందన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రజాపరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజ్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి మన ఊరు–మన బడి / మన బస్తీ– మన బడి కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. పట్టణ ప్రాంతాల్లో వైద్యానికి బస్తీ దవాఖానాలు ప్రారంభించినట్లు, విద్య, వైద్యం ప్రతి పేదవానికి ఉచితంగా అందాలని ప్రభుత్వం చర్యలు తీసుకుందని అన్నారు. నాణ్యతా ప్రమాణాలతో పనులు జరుగుతున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో మొదటి విడతగా 426 పాఠశాలలను ఎంపిక చేసి అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. 50 శాతం పాఠశాలలు మార్చి నెలాఖరుకు పనులు పూర్తి చేస్తామన్నారు. వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభం నాటికి వంద శాతం పాఠశాలలు అన్ని పనులు పూర్తి స్థాయిలో పూర్తిచేసుకుని పునః ప్రారంభానికి సిద్ధం చేయాలన్నారు. రాష్ట్రంలో మన ఊరు–మన బడి / మన బస్తీ–మన బడి కార్యక్రమ అమలులో ఖమ్మం జిల్లా ప్రథమ స్థానంలో ఉందన్నారు. విద్యా, సంక్షేమం, మౌళిక సదుపాయాల అభివృద్ధి సంస్థ చైర్మన్ శుక్రవారం జిల్లా పర్యటన సందర్భంగా జిల్లాలో మన ఊరు–మన బడి కార్యక్రమ అమలుపై సంతృప్తి చెందారని, ఇతర జిల్లాలు ఖమ్మం ప్రగతిని ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ మాట్లాడుతూ, ప్రయివేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు అభివృద్ధి చెందుతున్నాయన్నారు. దీనికి ప్రచారం కల్పించి, పాఠశాలల్లో నమోదులు పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, ఖమ్మం మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి, స్థానిక కార్పొరేటర్ పగడాల శ్రీవిద్యా నాగరాజ్, జిల్లా విద్యాధికారి సోమశేఖర్ శర్మ, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు ఉన్నారు.

# సీఎం కేసీఆర్ నాయకత్వాన్ని దేశ ప్రజలు కోరుకుంటున్నారు

**– ఇంటింటికి సంక్షేమ పథకాలు – ఆడబిడ్డలకు సర్కార్ కొండంత అండ**
**– రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు**

**మణుగూరు, మార్చి 4 (మనం న్యూస్) :**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం లోని తహసిల్దార్ కార్యాలయం నందు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ 46 మంది లబ్ధిదారులకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి మంజూరైన 46 లక్షల రూపాయల విలువ గల చెక్కులను పంపిణీ చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ , పినపాక శాసనసభ్యులు , భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు మాట్లాడుతూ పేద ప్రజల అభివృద్ధికి సీఎం కేసీఆర్ నిరంతరం కృషి చేస్తూ వారి సంక్షేమానికి పెద్ద పీట వేస్తున్నారని ఆయన అన్నారు, దేశంలో ఎక్కడా లేనివిధంగా కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ సంక్షేమ పథకాలను జరిగిందని ముఖ్యంగా రైతుల కోసం రైతు బంధు రైతు బీమా రైతు వేదికల నిర్మాణాలు వంటి తదితర పథకాలను తీసుకువచ్చిన ఘనత సీఎం కేసీఆర్ దే అన్నారు, తెలంగాణ ఏర్పడక ముందు కూడా ఎన్నో ప్రభుత్వాలు పాలించిన ఇలాంటి సంక్షేమ పథకాల అమలు చేయడం లేదు అన్నారు, సీఎం కేసీఆర్ ఆడబిడ్డలకు మేనమామగా వారి 1,00,116 రూపాయలను ఆడబిడ్డలకు సర్కార్ కానుకగా చెక్కు రూపంలో నేరుగా అందజేయడం జరుగుతున్నది అన్నారు, కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకం పేదలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు, పినపాక నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తున్నమన్నారు, రోడ్లు డ్రైనేజీలు అంతర్గత రోడ్ల నిర్మాణం వంటి అభివృద్ధి కార్యక్రమాలను చేస్తున్నామన్నారు, నియోజవర్గ అభివృద్ధి లక్ష్యంగా తను నిరంతరం కృషి చేస్తున్నానని అన్నారు, ఈ కార్యక్రమంలో తహసిల్దార్ నాగరాజు, ఆర్ ఐ లు లీలావతి, శ్రీనివాస్ ఇంకా బి ఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# సైన్స్ ఫెయిర్ వేడుకలకు హాజరైన ఎమ్మెల్యే రేగా కాంతారావు



**మణుగూరు, మార్చి 4 (మనం న్యూస్) :**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు పట్టణంలోని పైలెట్ కాలనీ నందుగల ఎక్స్ లెంట్ గ్రూప్ ఆఫ్ స్కూల్ నందు నిర్వహించిన సైన్స్ ఫెయిర్ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు , భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు ప్రారంభించారు, విద్యార్థులు ఏర్పాటు చేసిన సైన్స్ ప్రదర్శనను తిలకించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంత విద్యార్థులు సైన్స్ పట్ల ఆసక్తి పెంపొందించేందుకు సైన్స్ ఫెయిర్ నిర్వహించడం అభినందనీయమన్నారు, భావితరాలకు ఉపయోగపడేలా పరిశోధన ఫలాలు అందాలని ఆకాంక్షించారు, సైన్స్ మ్యాథమెటిక్స్ వలనే ప్రపంచం ముందుకు వెళుతుంది అన్నారు, గ్రామీణ ప్రాంత విద్యార్థులు చేసినటువంటి ఆధునికరణ ప్రత్యేకతలను చూసి వారిని కొత్త విషయాలు అడిగి తెలుసుకున్నామన్నారు, మారుమూల ప్రాంతాలలో విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను బయటకు తీసుకోవడానికి సైన్స్ ఫెయిర్ లోని విద్యార్థులలో మంచి ప్రతిభ కనబరచాలని విద్యార్థులను ప్రశంసించారు.

# గ్యాస్ బండ ధరను వెంటనే తగ్గించాలి



**దమ్మపేట, మార్చి 4 (మనం న్యూస్) :**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం దమ్మపేట గ్రామంలో కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరను తక్షణమే తగ్గించాలని నిరసనగా సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో సిపిఐ కార్యాలయం నుండి బాలాజీ టాకీస్ వరకు ప్రదర్శన నిరసన చేపట్టడం జరిగింది.
ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు యార్లగడ్డ భాస్కరరావు మండల కార్యదర్శి ఎస్కే దస్తగిరి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అధికారంలో వచ్చాక గ్యాస్ బండను 1250 రూపాయలు చేసిందని నిత్యవసర వస్తువులు ఆకాశాన్ని అంటుతున్నయని పెట్రోల్ డీజిల్ అదుపు లేకుండా ఇష్టానుసారంగా పెంచుకుంటూ పోతున్నారని సామాన్య ప్రజలను నిలువు దోపిడీ చేస్తున్నారని ఈ దోపిడీని అరికట్టాలంటే రాబోయే కాలంలో కేంద్రంలో బిజెపి ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని తగిన గుణపాఠం నేర్పాలని ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించినారు రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం అదేవిధంగా అవలంబిస్తుందని విద్యుత్ ఛార్జీలు విపరీతంగా పెంచిన రాష్ట్ర ప్రభుత్వం బస్సు చార్జీలు విపరీతంగా పెంచిన రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు ఏ ఒక్కటే నెరవేర్చలేదని అరాకొరా పథకాలు ఇచ్చి చేతులు దులుపుకున్నారని కేసీఆర్ కేంద్రంలో చక్రం తిప్పుతాను అంటున్నాడు ఈ రోజున తెలంగాణ రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసి ఇప్పటికే భారతదేశాన్ని మూడు వంతులు దోపిడీ చేసిన నరేంద్ర మోడీ రేపు కెసిఆర్ 100% శాతం భారతదేశాన్ని దోపిడీ చేస్తారని తెలంగాణ రాష్ట్రం వస్తే ఉద్యోగాలు వస్తాయని కేజీ నుండి పీజీ వరకు ఉచిత విద్య అని నియోజవర్గానికి మల్టీపర్పస్ 100 పడకల ఆసుపత్రి అని రైతులకు లక్ష రూపాయల రుణమాఫీ అని పేద ప్రజలకు డబల్ బెడ్ రూమ్ ఇళ్లని దళితులందరికీ దళితుబంధు 10 లక్షలని గిరిజన బంధు గిరిజనులందరికి పది లక్షలని ఏ ఒక్కటి అమలు చేయకుండా రైతులను మోసం చేసి సబ్సిడీలు ఎత్తివేసి ఎరువులు పురుగు మందులు విత్తనాలు అధిక రేట్లకు అమ్ముకుంటూ రైతు పండించిన పంటలకు సరైన గిట్టుబాటు ధర కల్పించకుండా కౌలు రైతులు ఊసే లేకుండా పట్టించుకోకుండా రేపు నేను దేశాన్ని వేలుతానని మళ్లీ కొత్త వేషం దాల్చి తెలంగాణ రాష్ట్ర ప్రజలను మోసం చేసినట్టుగా రేపు భారతదేశ ప్రజలందరినీ మోసం చేయాలని ఈ కేసీఆర్ చూస్తున్నాడని కేంద్రంలో నరేంద్ర మోడీ రాష్ట్రంలో కేసీఆర్ ఇద్దరూ తోడు దొంగలేనని వీళ్ళని నమ్మి ఇంకొకసారి మోసపోవద్దని ప్రజలను కోరినారు ఈ సందర్భంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను పథకాలను నెలరోజులలో అమలు చేయాలని లేని పక్షంలో నరేంద్ర మోడీని కెసిఆర్ ని ఇంటికి పంపించి ప్రజలు తగిన బుద్ధి చెప్తారని ఈ సందర్భంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరించడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి సుంకుపాక ధర్మ బెజవాడ రాము వెంకట్ కోకిలంపాటి వెంకటేశ్వరరావు జాన్ బి నక్క నాగమణి గాజు బోయిన కృష్ణవేణి నల్ల ప్రసాద్ వీరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# మధిరకు మరింత అందం ఈ వెజ్ అండ్ నాన్ వెజ్ మార్కెట్ నిర్మాణం

## – మున్సిపల్ చైర్ పర్సన్ మొండితోక లతాజయకర్ కృషి, జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు సహాయ ఫలితమే ఈ సుందర సమీకృత మార్కెట్
## – త్వరలో ప్రారంభానికి నూతల హంగులు దిద్దుకుంటున్న వెజ్ అండ్ నాన్ వెజ్ మార్కెట్

**మధిర టౌన్, మార్చి 4 (మనం న్యూస్):**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మున్సిపాలిటీలు అభివృద్ధిలో భాగంగా ప్రజల అవసరాల నిమిత్తం పాలు నిర్మాణాలను చేపట్టింది. మధిరలో వంద పడకల ఆసుపత్రి, మధిర పెద్ద చెరువు పై ట్యాంక్బండ్ నిర్మాణం, వెజ్ అండ్ నాన్ వెజ్ మార్కెట్ నిర్మాణాలు చేపట్టింది . ఇవన్నీ మధిర మున్సిపల్ చైర్ పర్సన్ మొండితోక లతా జయకర్ కృషితో జడ్పీ చైర్మన్ లింగాల కమల రాజు సహాయ సహకారాలు అందించగా మున్సిపాలిటీలో రూ.4.5 కోట్లతో చేపట్టిన వెజ్ అండ్ నాన్ వెజ్ ఉమ్మడి జిల్లాలోనే ప్రత్యేకమైంది. జిల్లా లో అన్ని చోట్ల ప్రతి సమీకృత మార్కెట్ నిర్మాణానికి కనీసం రెండెకరాల స్థలం అవసరం. కానీ మధిరలో 37 కుంటలే అందుబాటులో ఉండటంతో అందుకనుగుణంగా రీఎస్టిమేట్ వేసి రెండంతస్తుల్లో నిర్మించేలా ప్రత్యేక డిజైన్ చేశారు. సీనియర్ రాష్ట్ర నాయకులు మొండితోక జయకర్ పర్యవేక్షణలో సమీకృత మార్కెట్ కాంట్రాక్టర్ కరివేద సుధాకర్ ప్రత్యేక శ్రద్ధతో దగ్గరుండి నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేస్తుండగా ఇటీవల మధిర సందర్శించిన కలెక్టర్ ఈ నిర్మాణ పరిశీలించినప్పుడు చాలా నాణ్యతగా ఉన్నాయని మున్సిపల్ కమిషనర్ అంబటి రమాదేవిని, మున్సిపల్ చైర్ పర్సన్ మొండితోక లతా జయకర్ ను అభినందించారు. మొండితోక లతా జయకర్ చైర్పర్సన్ అయిన తర్వాత మున్సిపాలిటీలోని ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించామని అదే విధంగా మున్సిపాలిటీ అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ మున్సిపాలిటీకి 30 కోట్ల రూపాయలను మంజూరు చేస్తూ జీవో అని ఇవ్వడం జరిగిందని దీని ద్వారా మధిరలో ప్రతి వార్డులో ఉన్న సమస్యలన్నీ పరిష్కరించి మధి రను అభివృద్ధి పథంలో ఉంచేందుకు తమ శాయశక్తుల కృషి చేస్తామని, మధిర మున్సిపాలిటీకి 30 కోట్ల నిధులను మంజూరు చేసిన సీఎం కేసీఆర్ కి, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ కి, మధిర అభివృద్ధిలోని తమ తోడ్పాటు అందిస్తున్న జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ కు, జిల్లా మంత్రి పువ్వాడ



అజయ్ కుమార్ కు,జడ్పీ చైర్మన్ లింగాల కమల రాజుకి, పాలకవర్గానికి, పట్టణ ప్రజలందరికీ మున్సిపల్ పర్సన్ మొండితోక లతా జయకర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# ప్రజా సంక్షేమమే బిఆర్ఎస్ లక్ష్యం

## – సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ అందజేత

**ఆళ్లపల్లి, మార్చి 4 (మనం న్యూస్) :**
మండల పరిధిలోని మార్కోడు పంచాయతీ జిన్నెలగూడెం గ్రామనికి చెందిన వేమూరి వెలిశమ్మ గత కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో దావఖానలో చికిత్స చేయించుకుని తిరిగి రాగా ఆమెకు ఆర్థిక సహాయంగా సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పాయం నరసింహారావు, ఎంపీపీ కొండ్రు మంజు భార్గవి, సర్పంచ్ కొమరం శంకర్ బాబు, జడ్పిటిసి కొమరం హనుమంతరావు చేతుల మీదుగా 17,500 రూపాయల చెక్కు ను అందించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంక్షేమ అభివృద్ధి పథకాలలో తెలంగాణ దేశంలోనికే ఆదర్శమని ప్రజలకు అన్ని విధాలుగా సంక్షేమ పథకాలు చేర్యాల సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా పేద ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమములో మండల ప్రెసిడెంట్ పాయం నర్సింహారావు, జడ్పీటీసీ కొమరం హనుమంతు రావు, ఎంపీపీ కొండ్రు మంజు భార్గవి, సర్పంచ్ కొమరం శంకర్ బాబు, మండల పార్టీ వైఎస్ ప్రెసిడెంట్ కొమరం వెంకటేశ్వర్లు. స్థానిక సర్పంచ్ కొమరం శంకర్ బాబు మండల నాయకులు



కోంపెల్లి సాంబయ్య, పునెం నర్సింహారావు, వేమూరి రాంబాబు, వేమూరి సత్యం, సాయి,తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నాయకులారా బిజెపిపై నిందలు వేయడం కాదు

## రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించండి – అసెంబ్లీ కన్వీనర్ ఏలూరు నాగేశ్వరరావు

**మధిర, మార్చి 4 (మనం న్యూస్) :**
తెలంగాణ అసెంబ్లీ లో సీఎల్పీ నేతగా ఉన్న మల్లు బట్టి విక్రమార్క వారి సతీమణి నందిని మన ఆడబిడ్డలు ప్రీతి లాంటి వారి మరణాలపై ఎందుకు దీక్షలు ధర్నాలు చేయలేదు.తెలంగాణ లో అధికార పార్టీ వైపల్యాలను ప్రశ్నిస్తారని కాంగ్రెస్ పార్టీకి 26మంది ఎమ్మెల్యే లను ప్రజలు ఎన్నుకుంటే ప్రజల తరుపునప్రశ్నించటం మానేసి వాళ్ళు అధికార బిఆర్ఎస్ పార్టీకి అమ్ముడు పోతుంటే ఆపటం చేతకాని పార్టీ కాంగ్రెస్ కాదా!మధిరలో ప్రజలు ఎన్నుకున్న కౌన్సిలర్లు పార్టీ మారుతుంటే ఆపటం చేతకాని పార్టీ కాంగ్రెస్,కాదా!తెలంగాణ లో అధికార బిఆర్ఎస్ పార్టీ ఆర్ టిసి ,విద్యుత్ చార్జీలు, ,విద్యార్థుల బాస్ పాస్ లు, భూముల రిజిస్ట్రషన్ చార్జీలు,మద్యం రేట్లు భారీ ఎత్తున పెంచితే,ప్రశ్నించడం చేతకాని కాంగ్రెస్ పార్టీ,కాదా!తెలంగాణ లో ఆడబిడ్డలపై అత్యలు,అత్యాచారాలు,జరుగుతుంటే ప్రశ్నించటం చేతకాని కాంగ్రెస్ పార్టీ,కాదా! మధిర ఎమ్మెల్యేగా, సీఎల్పీ నేతగాభట్టి ఏరోజు తెలంగాణ ప్రభుత్వా వైపాల్యలపై దీక్షలు, ధర్నాలు చేయలేదు కనీసం రాష్ట్ర ప్రభుత్వ వైపాల్యలపై ప్రశ్నించలేదు ఎందుకు?బి ఆర్ ఎస్, కాంగ్రెస్ చీకటి స్నేహం లో భాగం కాదా!ముందు మధిరను అభివృద్ధి చేసే ప్రయత్నం చేయండి, తరువాత కేంద్ర ప్రభుత్వం పై దీక్షలు ధర్నాలు చెయ్యండి.మీ పార్టీ అధికారం లో ఉన్న 2013-14 లో గ్యాస్ ధర 1200లు పైగా ఉంది నిజం కాదా!మీరు పాలించిన 60, ఏళ్లలో కుంభకోణాలు, స్కాములుతో కాంగ్రెస్ పార్టీ నాయకులు జేబులు నింపుకున్న పార్టీ కాంగ్రెస్ కాదా!కుంభకోణాలు చేసి, బెయిలు పై బయటతిరిగే నాయకులు ఉన్న పార్టీ కాంగ్రెస్ కాదాఅందుకే,ప్రజలు దేశవ్యాప్తంగా కాంగ్రెస్ ను కనుమరుగు చేస్తు,బీజేపీ కి



అధికారాన్ని అందిస్తుంటే, కాంగ్రెస్ ఉనికికోసం ప్రయత్నం లో బాగంగా, బీజేపీ పై నిందలు,వేస్తున్నారు అని బిజెపి నాయకులు ఘాటుగా విమర్శించారు.ఈ కార్యక్రమం లో బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ ఏలూరి నాగేశ్వరావు,జిల్లా అధికార ప్రతినిధి రామిశెట్టి నాగేశ్వరావు, పట్టణ అధ్యక్షులు పాపట్ల రమేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు కుంచం కృష్ణారావు, మర్మకట్ల స్వర్ణకర్, కనపర్తి ప్రకాష్, బీవీ నాగభూషణరావు,మండల ఉపాధ్యక్షులు పెరుమాళ్ళపల్లి మోహనరావు, ప్రధాన కార్యదర్శి, బియ్యవరపు రామకృష్ణ, మైనారిటీ మోర్చా నాయకులు ఎస్కే జానిమియా, దళిత మోర్చా నాయకులు మెడిద రమేష్ ,పింజారి ఖాజామియా తదితరులు పాల్గొన్నారు.

# మహాలక్ష్మి అమ్మవారి ఆలయ వార్షికోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే మెచ్చా



**దమ్మపేట, మార్చి 4 (మనం న్యూస్) :**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం సుధాపల్లి గ్రామంలోని వేంచేసి ఉన్న శ్రీ రాజరాజేశ్వరి మహాలక్ష్మి అమ్మవారి ఆలయ వార్షికోత్సవ సందర్భంగా ఆలయ కమిటీ ఆహ్వాన మేరకు అశ్వరావుపేట శాసనసభ్యులు శ్రీ మెచ్చ నాగేశ్వరరావు పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమంలో ముందుగా ఆలయ అర్చకులు వారిని సాదరంగా ఆహ్వానించి వేద పండితులచే పూజా కార్యక్రమాలు నిర్వహించి శాలువాసత్కరించడం జరిగింది తదనంతరం మహా అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నదానం ఎమ్మెల్యే చేతుల మీదుగా స్వయంగా వడ్డించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో జడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు దొడ్డకుల రాజేశ్వరరావు చెలికాని భాస్కర రావు సర్పంచి మొగిలి అంజలి ఎంపీటీసీ కురం కమల అర్జున్ కొయ్యల అచ్యుతరావు మొగిలి కృష్ణ పార్కెల గండి సర్పంచ్ కొరస సాగర్ అంకంపాలెం సర్పంచ్ సునీత భరత్ ఎంపీటీసీ సోడెం మహాలక్ష్మి గంగరాజు గొళ్ళ నారాయణ గ్రామస్తులు మల్లెంపల్లి కృష్ణారావు కోటగిరి రామకృష్ణ వెల్లంకి కృష్ణయ్య గాజుల పుల్లారావు గాజుల వెంకటరమణ దాచేపల్లి శ్రీను దాచేపల్లి సత్యనారాయణ గొర్ల సత్తిబాబు దాచేపల్లి హరీష్ వెల్లంకి ప్రసన్న మరియు ఆలయ కమిటీ వారు భక్తులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల కష్టాలను పట్టించుకోని దేవస్థానం అధికారులు



**భద్రాచలం, మార్చి 4 (మనం న్యూస్) :**
భద్రాచలం రామయ్య తండ్రి దర్శనానికి వెళ్ళకముందే చుక్కలు చూపిస్తున్న దేవస్థానం అధికారులు ,ప్రతినిత్యం భద్రాద్రి రామయ్య తండ్రి దర్శనానికి అనేక రాష్ట్రాలు నుంచి భక్తులు వస్తుంటారు .మార్చి నెలలో తీవ్రమైన ఎండలు ఉన్నప్పటికీ భక్తులకు కనీస వసతులు కల్పించడంలో భద్రాచలం దేవస్థానం అధికారులు విఫలమవుతున్నారు అని ఫిజికల్ హ్యాండీక్యాప్ అధ్యక్షులు అన్నెం సత్తిబాబు విమర్శించారు. గుడి బయట నుంచి లోపల మెట్ల మార్గం వెళ్లే దాకా గ్రీన్ మ్యాట్ వేయడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. అసలే ఎండాకాలం సమీపిస్తున్న తరుణంలో భక్తులు కాళ్లు కాలుతున్న కూడా అధికారులు స్పందించకపోవడం దారుణం వృద్ధులు దివ్యాంగులు, చంటి పిల్లలు, తల్లులు తీవ్రంగా ఈ సమస్య ఎదుర్కోవాల్సి వస్తుంది. తక్షణం భద్రాచలం దేవస్థానం అధికారులు స్పందించి సలవ పందిర్లు లు ఏర్పాటు చేసి కింద భక్తులు నడిచే విధంగా గ్రీన్ మ్యాట్ వేసి వృద్ధులు దివ్యాంగులు భక్తులు నడిచే విధంగా చర్యలు తీసుకోవాలని భక్తులు కోరుతున్నారు .

# కెమిస్ట్, డ్రగ్గిస్ట్ భద్రాచలం అధ్యక్షుడు సోమశేఖర్ రాజీనామా

**భద్రాచలం, మార్చి 4 (మనం న్యూస్ ) :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో భద్రాచలం,పాల్వంచ రెవిన్యూ డివిజన్ ల లో గల 11 మండలాలుగా ఉన్నటువంటి భద్రాచలం డివిజన్ కెమిస్ట్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ నుండి 13 సంవత్సరాలు ఉమ్మడి ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులుగా అలాగే 16 సంవత్సరాలు భద్రాచలం డివిజన్ కార్యదర్శిగా 4 సంత్సరాలు భద్రాచలం డివిజన్ అధ్యక్షులుగా పనిచేస్తున్న సోమశేఖర్ కాన అధ్యక్ష పదవికి రాజీనామా చేస్తున్నట్లు ఒక ప్రకటనలో తెలియజేశారు .మొత్తం 23 సంవత్సరాలుగా ఆదరించి అభిమానంతో ప్రోత్సహించిన డివిజన్ కెమిస్ట్ మిత్రులకు అలాగే 2001 నుండి ఇప్పటివరకు నాతో కలిసి పనిచేసిన అప్పటి కమిటీ సభ్యులు ఇప్పుడు ఉన్నటువంటి కమిటీ సభ్యులు అందరికీ కూడా ప్రత్యేక ధన్యవాదాలు.2001 లో తొలిసారిగా నన్ను ప్రోత్సహించినటువంటి అప్పటి అధ్యక్షులు చలువాది నరసింహారావు , అప్పటి కార్యదర్శి డాగే ప్రసాద్ క్ఈ సందర్భంగా హృదయపూర్వక నమస్కారాలు తెలియజేస్తూ,కొన్ని అనుకొని కారణాల వలన ఈ కెమిస్ట్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ , భద్రాచలం అధ్యక్ష బాధ్యతల నుండి తప్పుకుంటున్నానని తెలియజేస్తూ ఇన్ని రోజులుగా సహకరించిన పట్టణ ప్రముఖులు,పాత్రికేయ మిత్రులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

# మాదిగ హక్కుల దండోరా తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కొరిపల్లి శ్రీనివాస్ మాదిగ నియమాకం

**ఖమ్మం, మార్చి 4 (మనం న్యూస్) :** ఖమ్మం జిల్లా కేంద్రంలో మాదిగ హక్కుల దండోరా (ఎం హెచ్ డి) ఎస్సార్ కన్వెన్షన్ ఫంక్షన్ హాల్ లో మూడవ రాష్ట్ర మహాసభలు జరిగాయి ఆ సభలో వ్యవస్థాపక అధ్యక్షులు యాతాకుల భాస్కర్ మాదిగ జాతీయ అధ్యక్షులు దండు సురేంద్ర మాదిగ ముఖ్య అతిథులుగా పాల్గొని రాష్ట్ర కమిటీని ఎన్నిక చేశారు . ఖమ్మం పట్టణ వాస్తవ్యులు కొరిపల్లి శ్రీనివాస్ మాదిగను మాదిగ హక్కుల దండోరా ఎం హెచ్ డి తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియమించినారు . కొరిపల్లి మాట్లాడుతూ ఏబిసిడి వర్గీకరణ ఏ బి సి డి లు గా తక్షణమే నియమించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు డిమాండ్ చేస్తూ మాదిగ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ఎస్సీ లోన 59 ఉప ఉప కులాలకు దళిత బంధు వెంటనే రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని ప్రభుత్వం సంబంధించిన లిడ్ క్యాప్ భూములను కాపాడాలని నిరుద్యోగ యువకులకు ప్రభుత్వం పరిశ్రమలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు . మాదిగ హక్కుల దండోరా మాదిగ హక్కుల సాధన కోసం నిరంతరం పనిచేస్తుందని మాదిగలకు మాదిగ ఉపకులాలకు అందుబాటులో ఉండి రాష్ట్రంలో మాదిగ హక్కుల దండోరా సంఘాన్ని బలోపేతం చేయడానికి నా వంతు కృషి చేస్తానని ఈ పదవి నా పై నమ్మకంతో ఈ పదవిని నియమించిన వ్యవస్థాపక అధ్యక్షులు యాతకులు భాస్కర్ మాది గారికి జాతీయ అధ్యక్షులు దండు సురేంద్ర మాదిగా గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను .



# విద్యార్థుల్లో సాహిత్యం పట్ల అభిరుచిని కల్పించాలి

**– బాలసాహిత్య వేదిక ఖమ్మం కన్వీనర్ కోంద్రు బ్రహ్మం**




**ఖమ్మం, మార్చి 4 (మనం న్యూస్) :** బాలసాహిత్య వేదిక ఖమ్మం ఆధ్వర్యంలో శనివారం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల కొత్తగూడెం (ఖమ్మం నగరంలో) విద్యార్థులకు కవిత, కథ కార్యశాల నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షులుగా పాఠశాల తెలుగు ఉపాధ్యాయులు డాక్టర్ కొల్లు వెంకటేశ్వరరావు వ్యవహరించారు. ఈ సందర్భంగా బాలసాహిత్య వేదిక ఖమ్మం కన్వీనర్ కోంద్రు బ్రహ్మం మాట్లాడుతూ విద్యార్థుల్లో సాహిత్యం పట్ల అభిరుచిని కలిగించడంతో పాటు వారిని రచనలు చేసే విధంగా ప్రోత్సహించే దిశలో సంస్థ ద్వారా జిల్లాలోని పలు పాఠశాలల్లో ఇటువంటి కార్యక్రమాలను ఏర్పాటు చేస్తూ బాలసాహిత్యాన్ని ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మల్లెల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విద్యార్థి సంపూర్ణ వికాసానికి సాహిత్యం తోడ్పడుతుందని ఈ కార్యశాల ద్వారా విద్యార్థులు మంచి కవిత్వాన్ని రాస్తారని ఆశిస్తున్నట్లు తెలిపారు. కార్యశాలలో కవిత్వం గురించి యనగందుల సుచరిత మాట్లాడుతూ కవిత్వ రచనలో మెళకువలను కవితా వస్తువు మొదలైన విషయాలు తెలియజేశారు. మరో వక్త గద్దపాటి శ్రీనివాస్ కథా రచన గూర్చి మాట్లాడుతూ మన నిత్య జీవిత అనుభవాలు మన చుట్టూ ఉన్న పరిసరాలను పరిశీలిస్తూ మనదైన భాషలోని కథలు రాయొచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శ్రీ సత్యవతి, రాజశ్రీ, రమాదేవి, శ్రీదేవి, విశాలాక్షి తదితరులు పాల్గొన్నారు.

# యువత ఆటలకు ప్రాధాన్యత ఇవ్వాలి

**– వాలీబాల్ కిట్లు పంపిణీ చేసిన ఎంపీపీ కొంద్రు మంజు భార్గవి**



**ఆళ్లపల్లి, మార్చి 4 (మనం న్యూస్) :** రేగా విష్ణు మెమోరియల్ ట్రస్టు ద్వారా అందిస్తున్నటువంటి వాలిబాల్ కిట్లను ఎమ్మెల్యే రేగా కాంతారావు ఆదేశాల మేరకు ఎంపీపీ కొంద్రు మంజు భార్గవి వారి స్వగృహంలో మండల పరిధిలోని రాయపాడు ముత్తాపురం జిన్నెలగూడెం గ్రామాలలోని యువతకి పంపిణీ చేయడం జరిగింది, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్పు రేగ కాంతారావు యువతలో క్రీడా స్ఫూర్తి పెంపొందించే దిశగా నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి గ్రామా లోని యువతకు వాలీబాల్ కిట్లు ని పంపిణీ చేస్తున్నారని యువత చెడు మార్గాలకు చెడు వ్యసనాలకు దూరంగా ఉండేందుకు క్రీడలు ఎంతో దోహదపడతాయని ఆమె అన్నారు, ఈ కార్యక్రమంలో ఊకే కిషోర్ బాబు, ఊకె భద్రం, పుసం ప్రసాద్, గుమ్మడి జానీ, ఉకే రాజేష్, పుసం నాగేష్, పెనక సంతోష్, ఉకే రవి, ఊకే రాజు గ్రామస్తులు పాల్గొన్నారు.

# శిశుమందిర్ పాఠశాలను దత్తత తీసుకున్న ఎన్ఆర్ఐ

**– రూ. 9 లక్షలతో సకల సౌకర్యాలు**

**– అధ్యక్షులు పాకాల కృషి అభినందనీయం**



**భద్రాచలం, మార్చి 4 (మనం న్యూస్ ) :** భద్రాచలం పట్టణం లోని శ్రీ సరస్వతి శిశుమందిర్ పాఠశాలను ప్రవాస భారతీయుడు, ఎస్ –2 టెక్ సి ఈ ఓ వీర్లపాటి దయాకర్ దత్తత తీసుకున్నారు. ఈ సందర్భంగా భద్రాచలం ఏఎస్పీ మాట్లాడుతూ రు.9 లక్షలు తో ఏర్పాటు చేసిన గ్రంధాలయం, ప్రయోగశాల, కంప్యూటర్ ల్యాబ్, పలు ఆట వస్తువులను ప్రారంభించారు. కాగా ఈ పాఠశాలను ప్రవాస భారతీయులు దత్తత తీసుకోవడం తో కార్పొరేట్ స్థాయి విద్య అందుబాటులోకి రానుంది. ప్రముఖ ఐ టి సి కాంట్రాక్టర్ పాకాల దుర్గా ప్రసాద్ శిశు మందిర్ పాఠశాలకు అధ్యక్షులు గా ఈ విద్యాలయం అభివృద్ధికి ఎనలేని కృషి చేస్తున్నారు. ప్రవాస భారతీయులు దత్తత తీసుకోవడానికి పాకాల ప్రయత్నం ఫలించడంతో శిశు మందిర్ కు మంచి రోజులు రానున్నాయి. శిశు మందిర్ విద్యాసంస్థ రానున్న రోజుల్లో కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా ఫలితాలు సాధిస్తుందని ఆయన పేర్కొన్నారు. పటంలోని ప్రముఖులందరూ సహాయ సహకారాలు అందిస్తే ఉత్తమ ఫలితాలు సాధించడంలో శిశు మందిర్ ముందరసలో ఉంటుందని ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎస్ ఎల్ కాంతారావు, ఎస్.కె అజీమ్, అబ్రహం, గాదే మాధవరెడ్డి ,బోగాల శ్రీనివాసరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాలలో రాణించాలి

**– కళాత్మక ఆకృతులకు జీవం పోసేది మహిళలే – సర్పంచ్ దయామణి**



**బోనకల్, మార్చి 4 (మనం న్యూస్) :** కళాత్మక ఆకృతులకు జీవం పోసేది మహిళలే అని,మహిళలు అన్ని రంగాలలో రాణించాలని, హస్త కళలకు సృజనాత్మకతను జోడించి వారికి కావలసిన ఆభరణాలను తయారు చేసుకోవడం ద్వారా జీవనోపాధి పొందవచ్చని సర్పంచ్ యంగల దయామణి అన్నారు, మండలంలోని కలకోట గ్రామపంచాయతీలో నేస్తము స్వచ్ఛంద సేవాసంస్థ నాబార్డ్ సహకారంతో ఐకెపి సారథ్యంలో మహిళలకు అల్లికలు, శుభకార్యాలకు కావలసిన ఆభరణాలు తయారి,రకరకాల డిజైన్ లు,వివిధ రకాల మహిళల అలంకరణ వస్తువులు శిక్షణా కేంద్రాన్ని శనివారం ఆమె పరిశీలించారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గృహిణులు ఇంటి వద్ద ఖాళీగా ఉండకుండా శుభకార్యాలకు రకరకాల ఆభరణాలను తయారు చేసుకోవడం ద్వారా గ్రామీణ ప్రాంతాలలో సహితం జీవనోపాధి పొందవచ్చని సూచించారు, గత 15 రోజుల నుంచి శిక్షణా కేంద్రంలో ట్రైనర్స్ నేర్పుతున్న కళాత్మక ఆకృతులను పరిశీలించారు నేర్చుకుంటున్న మహిళలను, శిక్షకులను ఆమె అభినందించారు, ఈ కార్యక్రమంలో అసోసియేట్ ప్రొఫెసర్ అమరయ్య, సెక్రెటరీ బి లక్ష్మి, శిక్షకురాలు ప్రమీల, కోఆర్డినేటర్ కళ్యాణి,గ్రామదీపిక రాణి తదితరులు పాల్గొన్నారు.

# టీబి రోగులకు పౌష్టికాహార కిట్‌లు పంపిణీ




**నేలకొండపల్లి, మార్చి 4 (మనం న్యూస్) :** ప్రధానమంత్రి టిబి ముక్తభారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా శనివారం నేలకొండపల్లి, బోదులబండ ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని టీబీ (క్షయ)రోగులకు వైద్యాధికారి డాక్టర్ రాజేష్, డాక్టర్ ఆర్ శ్రావణ్ కుమార్, డాక్టర్ ఎస్ గీత పౌష్టికాహార కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యసభ సభ్యులు బండి పార్థసారథి రెడ్డి దాతృత్వంతో అందిస్తున్న పౌష్టికాహార కిట్లను టిబి మందులు వాడే రోగులకు మాత్రమే అందిస్తున్నట్లు తెలిపారు. క్షయ రోగులలో మనోధైర్యం నింపేందుకు పౌష్టికాహార కిట్లు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. క్షయ వ్యాధిగ్రస్తులు క్రమం తప్పకుండా టాబ్లెట్లు వేసుకోవడంతో పాటు నిక్షయ పోషణ యోజన కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం అందిస్తున్న నెలకు 500 రూపాయల నగదు, పోషకాహార కిట్లను ఉపయోగించుకోవడం ద్వారా క్షయ వ్యాధిని అంతం చేయవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో టిబి నోడల్ అధికారి బి వీరన్న, చంద్రశేఖర్, పీహెచ్ఎన్ సిహెచ్ దుర్గ, సీనియర్ ట్రీట్మెంట్ సూపర్వైజర్ ఎస్టిఎస్ దేవయ్య, ఎస్టిఎల్ ఎస్ మహేష్, ల్యాబ్ టెక్నీషియన్ ఈ అనిల్ కుమార్, ఆశాలు పాల్గొన్నారు.

# మహిళా చైతన్యంతోనే సమాజాభివృద్ధి

**– నేడు మహిళలు అన్ని రంగాల్లో ముందున్నారు – జడ్జి డి. ధీరజ్‌కుమార్**



**మధిర, మార్చి 4 (మనం న్యూస్) :** మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని జడ్జ్ ధీరజ్ కుమార్ అన్నారు. శనివారం ఐసిడిఎస్ కార్యాలయం నందు నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జడ్జ్ ధీరజ్ కుమార్ ఈ సందర్భంగా మాట్లాడుతూ నేటి తరంలో మహిళలు అన్ని రంగాల్లో ముందున్నారని మహిళలు చైతన్యవంతులైతే అన్ని రంగాల్లో విజయం సాధించవచ్చని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మెండెం లలిత , మున్సిపల్ చైర్ పర్సన్ మొండితోక లత జయకర్, వైస్ చైర్ పర్సన్ శీలం విద్యాలత వెంకటరెడ్డి, శారద శాంతి, అంగన్వాడి సూపర్వైజర్లు, అంగనవాడి టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలి

– ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు ఎస్.కె ఖాసీం డిమాండ్




**కొణిజర్ల, మార్చి 4 (మనం న్యూస్):** బిజెపి కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలకు నిరసన తెలియజేస్తూ కొనిజర్ల మండలం రామ నరసయ్య నగర్ గ్రామంలో ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో మోడీ దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు ఎస్కే ఖాసీం మాట్లాడుతూ గ్యాస్ ధరలు పెంచడం మూలంగా సామాన్య మధ్యతరగతి పేద ప్రజలపై మోయలేని అదనపు భారం పడుతుందని వంట గ్యాస్ కు 50 రూపాయలు వాణిజ్య గ్యాస్ కు 350 రూపాయలు పెంచి ప్రతిరోజు లక్షలాది రూపాయల భారం పేద ప్రజలపై మోపుతున్నారని ఇప్పటికే నిత్యం పెరుగుతున్న పెట్రోల్ డీజిల్ విద్యుత్ చార్జీల మూలంగా నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటినాయని మునిగే నక్క మీద తాటికాయపడిన చందంగా మోడీ పాలనలో 2014లో 460 రూపాయలు ఉన్న గ్యాస్ ధర 9 సంవత్సరాల కాలంలో 13 సార్లు రేట్లు పెంచి 1250 రూపాయలకు గ్యాస్ బండ ధరను పెంచడం జరిగిందని సామాన్య ప్రజలకు ఇచ్చే సబ్సిడీలను కూడా రద్దుచేసి తన నిజ స్వరూపాన్ని బట్ట బయలు చేసుకున్నారని దీని మూలంగా నిత్యవసరకుల కూడా విపరీతంగా పెరిగి ప్రజల పరిస్థితి జీవించలేని పరిస్థితిలోనికి నెట్టబడతారని కావున పెంచిన గ్యాస్ ధరలను తగ్గించి సబ్సిడీలను పునరుద్ధరించాలని లేనియెడల భవిష్యత్తులో ప్రజలందర్నీ ఐక్యం చేసి పెద్ద ఎత్తున ఆందోళన చేయాల్సి వస్తుందని దీనిని ప్రజలు ప్రజాస్వామిక వాదులు ముక్తకంఠంతో తీవ్రంగా ఖండించాలని డిమాండ్ చేసినారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ఏ ఐ కే ఎం ఎస్ మండల కార్యదర్శి పఠాన్ ఖాసిం ఖాన్, గ్రామ కార్యదర్శి భాష, ఏ ఐ కె ఎం ఎస్ మండల నాయకులు టీ. సీతయ్య, అరుణోదయ జిల్లా అధ్యక్షులు బి కిషన్, అరుణోదయ జిల్లా నాయకులు ఆరెంపుల నాగేశ్వరావు, ఏఐకేఎంఎస్ మండల నాయకులు గుగులోతు దస్రు తదితరులు పాల్గొన్నారు.

# రసవత్తరంగా సాగిన ఎంపీపీ సమావేశం

– సర్వసభ్య సమావేశానికి పూర్తి నివేదికలతో రాకపోతే చర్యలు తప్పవు – ఎంపీపీ మాలోతు శకుంతల
– వాగ్వివాదాల మధ్య కొనసాగిన సర్వసభ్య సమావేశం



**కారేపల్లి, మార్చి 4 (మనం న్యూస్) :** ఎంపీపీ సమావేశం వాగ్వివాదాల మధ్య కొనసాగింది. సింగరేణి ఎంపీపీ సమావేశం ఎంపీపీ మాలోతు శకుంతల కిషోర్ అధ్యక్షతన శనివారం ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించారు. ఈ సమావేశంలో వెటర్నరీ కి సంబంధించి గ్రామాలలో మూగజీవులకు టీకాలు వేశామని సంబంధిత ఇంచార్జి నివేదిక చదువుతుండగా ఉసిరికాయలపల్లి సర్పంచ్ బానోతు బన్సీలాల్ జోక్యం చేసుకొని మా గ్రామంలో టీకాలు వేయలేదని, తమకు సమాచారం కూడా అందివ్వలేదని ఆరోపించగా సంబంధిత అధికారి సమాధానం ఇవ్వకపోవడంతో వాగ్వివాదం చోటుచేసుకుంది. గత కొన్ని నెలలుగా వెటర్నరీ డాక్టర్ లేక ప్రజలు నానా ఇబ్బందులు పడుతుంటే నిమ్మకు నీరెత్తినట్లుగా వెటర్నరీ శాఖ వ్యవహరిస్తుందని సర్పంచులు ఆరోపించారు. జోక్యం చేసుకున్న ఎంపీడీవో వెటర్నరీ శాఖ వారు తగు సమాచారంతో సమావేశానికి హాజరుకావాలని సూచించారు. గాదెపాడు, మాణిక్యరం గ్రామాలలో ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు తమ విధుల నిర్వహణను సక్రమంగా నిర్వహించడం లేదని సర్పంచ్లు భుక్య రంగారావు, కేలోత్ స్వప్న సూర్య కుమార్ తెలపగా దీనికి సంబంధించి మండల వైద్యాధికారి సురేష్ విచారణ చేసి తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. అదే విధంగా మాణిక్యారం ఆశా కార్యకర్త రేషన్ షాప్ డీలర్ గా విధులు నిర్వహిస్తున్నారని సర్పంచ్ తెలపగా రెవిన్యూ శాఖ డిటి లక్ష్మి విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఐకెపి శాఖకు (వెలుగు) సంబంధించి ఫుడ్ ప్రాసెసింగ్ లబ్ధిదారుల ఎంపికలో అవకతవకలు జరిగాయని, ఎలాంటి సమాచారం లేకుండానే అభ్యర్థుల ఎంపికలు ఎలా చేస్తారని ఎంపీటీసీల సంఘం అధ్యక్షుడు పొంద్యా నాయక్, సర్పంచులు ఇందిరా జ్యోతి, బన్సీలాల్ అడగగా ఈ విషయమై సంబంధిత శాఖ సీసీలు సరైన సమాచారం ఇవ్వకపోవడంతో పనితీరుపై తమ ఆగ్రహాన్ని వెలిబుచ్చారు. జోక్యం చేసుకున్న ఎంపీడీవో ఐకెపి శాఖ కు సంబంధించి ఆయా గ్రూప్ సంఘాల సభ్యుల నిర్ణయం స్వతంత్రంగా ఉంటుందని, అయితే యూనిట్ లబ్ధిదారుల ఎంపిక సంబంధిత ప్రజాప్రతినిధులకు తెలియజేస్తే ఎంపిక పారదర్శకంగా ఉంటుందని అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తూ ప్రస్తుతం సమర్పించిన జాబితాను పెండింగ్లో ఉంచుతున్నామని, పూర్తిస్థాయిలో విచారణ జరపాలని సూచించారు. మండల స్థాయి అధికారులు తమ శాఖలకు సంబంధించి సమగ్రమైన నివేదికలను సమర్పించకుండా, పూర్తిస్థాయిలో సమాచారం లేకుండా వస్తున్నారని ఎంపీపీ మాలోతు శకుంతల కిషోర్ తెలుపుతూ ఈసారి సమావేశాలకు సంబంధిత శాఖల అధికారులు సమగ్ర నివేదికలతో హాజరుకావాలని, లేని పక్షంలో శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎక్సైజ్ శాఖకు సంబంధించి ఎస్సై వసంత నివేదిక తెలుపుతుండగా సర్పంచ్ కురసం సత్యనారాయణ జోక్యం చేసుకొని గ్రామాల్లో బెల్ట్ షాపులు అనుమతులు లేకుండా నడుపుతున్నారని, ఆటోల ద్వారా అక్రమంగా మద్యం రవాణా జరుగుతుందని తెలపగా మాకు ఫిర్యాదు చేస్తే కేసులు నమోదు చేస్తామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ మాలోతు శకుంతల కిషోర్, జడ్పిటిసి వాంకుడోత్ జగన్ నాయక్, వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు, ఎంపీడీవో చంద్రశేఖర్, రెవెన్యూ డిటి లక్ష్మీ, ఐసిడిఎస్ సిడిపిఓ దయామని, ఎంపీటీసీలు, సర్పంచ్లు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పదవ తరగతి పరీక్షలకు విద్యార్థుల సన్నద్ధతపై రాష్ట్ర పరిశీలక బృందం పరిశీలన



**కల్లూరు టౌన్, మార్చి 4 (మనం న్యూస్):** కల్లూరు మండలం లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల కల్లూరు మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చెన్నూర్లను పదవ తరగతి పరీక్షలకు విద్యార్థుల సన్నద్ధతపై పరిశీలించడానికి రాష్ట్ర పరిశీలక బృందం కన్వీనర్ యానాల వెంకట రెడ్డి సభ్యులు కన్నెగంటి వెంకటయ్య , జిల్లా అకడమిక్ మానిటరింగ్ అధికారి కేశవపట్నం రవికుమార్ మరియు మండల విద్యాశాఖ అధికారి ఎన్ దామోదర్ ప్రసాద్ సందర్శించినారు కమిటీ సభ్యులు పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడి పరీక్షలకు ఎలా సన్నద్ధం కావాలో విద్యార్థులకు, ఉపాధ్యాయులకు సూచనలు అందజేసినారు. ప్రీ ఫైనల్ పరీక్షల జవాబు పత్రాలను పరిశీలించినారు. ప్రభుత్వం పదవ తరగతి విద్యార్థులకు అందజేసిన అభ్యాస దీపికలను సక్రమంగా వినియోగించి వెనుకబడిన విద్యార్థులను కూడా ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయాలని కోరినారు. పదవ తరగతి విద్యార్థులకు సాయంత్రం వేళ నిర్వహించే ప్రత్యేక తరగతుల లో అందజేసే అల్పాహారం నందు పండ్లు బిస్కెట్లు మక్కీ చెక్క వంటి బలవర్ధకమైన పోషకాహారం నాణ్యతతో కూడినదిగా ఉండాలని సూచించారు. అకడమిక్ మానిటరింగ్ అధికారి రవికుమార్ మన మన ముఖ్యమంత్రి పదవ తరగతి విద్యార్థుల తల్లిదండ్రులకు రాసిన లేఖను పిల్లలందరి ద్వారా తల్లిదండ్రులకు చేరేలా చూడాలని కోరినారు. ఈ కార్యక్రమంలో జి మాధవరావు కృష్ణమోహన్ , ఎస్ సి ఆర్ పి లు రవీంద్ర, శివ, వేల్పాద్రి, లక్ష్మీతాయారు, కృష్ణయ్య పాల్గొన్నారు.

# నేటి విద్యార్థులే భావి భారత నిర్మాతలు

– ఆత్మ కమిటీ చైర్మన్ శీలపురెడ్డి హరిక్రిష్ణ రెడ్డి



**సత్తుపల్లి టౌన్, మార్చి 4 (మనం న్యూస్):** నేటి విద్యార్థులే భావి భారత నిర్మాతలని ఆత్మ కమిటీ చైర్మన్ శీలపురెడ్డి హరిక్రిష్ణ రెడ్డి అన్నారు. శనివారం స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో నవచైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థినిలకు ఎగ్జామ్ ప్యాడ్లు, పెన్నులు అందజేశారు. ఈ సందర్భంగా హరికృష్ణ రెడ్డి మాట్లాడుతూ, రానున్న పరీక్షల్లో మంచి ర్యాంకులు సాధించి కళాశాలకు గుర్తింపు తెస్తూ, తమ భవిష్యత్ ను గొప్పగా నిర్మించుకోవాలని ఆకాంక్షించారు. పరీక్షల్లో అత్యున్నత మార్కులు సాధించిన విద్యార్థులకు రూ.20 వేలు నగదు బహుమతి ప్రకటించారు. కళాశాలలో ఇన్వర్టర్ ఏర్పాటుకు తన మిత్రులు, బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు కొండపల్లి రమేష్ రెడ్డి, గోగులమూడి బాలాజీ రెడ్డిల సహకారంతో రూ.15000 వితరణగా అందజేశారు.సంస్థ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గాదె నర్సింహారెడ్డి, తోట కిరణ్ లు మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలకు ర్యాంకులు ద్వారా మంచి గుర్తింపు తీసుకురావాలన్నారు. స్వచ్ఛంద సంస్థగా తమ వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని తెలిపారు. భావి భారత పౌరులుగా నేటితరం విద్యార్థులు ఎదగాలని ఆకాంక్షించారు. ముఖ్యఅతిథిగా హాజరైన హరికృష్ణ రెడ్డి కళాశాల అభివృద్ధికి తన వంతుగా రూ.35 వేలు నగదు వితరణగా అందజేయడం పట్ల సంస్థ తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్ భాగ్యలక్ష్మీ, నవభారత్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ఎల్.ఎస్ రెడ్డి, సంస్థ డైరెక్టర్లు పాలకొల్లు శ్రీనివాస రావు, గాదె నాగు, రాగం శ్రీను, మాదిరాజు పుల్లారావు, గుడిపూడి సుధీర్, మొరంపూడి జగదీష్, మైలమాల ఏసయ్య, దాది సందీప్, గద్దల రాజు, కళాశాల అధ్యాపకులు రజియా సుల్తానా, రఘు, సత్యనారాయణ, వెంకటేశ్వర రావు, కృష్ణవేణి, దుర్గ, కల్పన తదితరులు పాల్గొన్నారు.

# సామాన్య ప్రజలపై పెనుభారాలు, పారిశ్రామికవేత్తలకు రాయితీలు ఇస్తున్న కేంద్ర ప్రభుత్వం

– ప్రజా సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం

– సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు మోరంపూడి పాండురంగారావు



**సత్తుపల్లి టౌన్, మార్చి 4 (మనం న్యూస్):** కేంద్ర ప్రభుత్వం పెంచిన వంట గ్యాస్ ధరలను పెట్రోల్ డీజిల్ ధరలను తగ్గించాలంటూ సిపిఎం సత్తుపల్లి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పాత సెంటర్ లో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మారంపూడి పాండురంగారావు, సీపీఎం సత్తుపల్లి పట్టణ కార్యదర్శి రావుల రాజబాబు లు మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం సామాన్య ప్రజలు నడ్డి విరిచే విధంగా అదాని అమ్మానీలకు కొమ్ము కాస్తుంది అన్నారు కేంద్ర ప్రభుత్వం సామాన్య ప్రజలపై భారాలు మోపుతూ కార్పొరేట్ శక్తులకు రాయితీలు ఇస్తుందన్నారు. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పటికీ 13 సార్లు గ్యాస్ ధరలు పెంచి సామాన్య ప్రజలను అనేక ఇబ్బందులు పెట్టే విధంగా పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు అనునిత్యం పెంచుతుందన్నారు అదుపు చేయడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అన్నారు మూడు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు వచ్చిన వెంటనే గ్యాస్ ధరలను పెంచడం అత్యంత బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు ప్రజలు అన్ని గమనిస్తూనే ఉన్నారని భవిష్యత్తులో ఈ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్తారని ఆయన అన్నారు అదేవిధంగా కార్పొరేట్ శక్తులకు కోట్లాది రూపాయలు రాయితీలు ఇస్తూ సామాన్య ప్రజలు అనేక భారాలు మోపుతుంది ఆవేదన వ్యక్తం చేశారు ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి వెంటనే పెంచిన గ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరలు అదుపు చేయకపోతే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కొలికపోగు సర్వేశ్వరరావు, వలి ,బాజీ, రమేష, రవి,వెంకటేశ్వరావు, నాగేశ్వరావు రామకృష్ణ ,సైదా, చంద్రం, బాబు, కిరణ్, భాష, ఏసు పాల్గొన్నారు.

# నేడు పాలేరు నియోజకవర్గ స్థాయి ఆత్మీయ సమ్మేళనం



**ఖమ్మం, మార్చి 4 (మనం బ్యూరో) :** పాలేరు నియోజకవర్గ స్థాయి పొంగులేటి శీనన్న అభిమానుల ఆత్మీయ సమ్మేళనం ఈ నెల 5న ఆదివారం తిరుమలాయపాలెం మండల కేంద్రం ప్రక్కన గల మైదానంలో జరగనుంది. ఈ మేరకు పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇంచార్జీ తుంబూరు దయాకర్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10.30 గంటలకు ప్రారంభమయ్యే ఈ ఆత్మీయ సమ్మేళనానికి పాలేరు నియోజకవర్గంలోని అన్ని మండలాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయగలరని దయాకర్ రెడ్డి కోరారు.

# మోడల్ పంచాయతీగా తీర్చిదిద్దుతా

## – పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి – ఎమ్మెల్యేకు పాలకవర్గం సన్మానం

**నేలకొండపల్లి, మార్చి 4 (మనం న్యూస్) :** నేలకొండపల్లి మేజర్ గ్రామపంచాయతీని మోడల్ విలేజ్ గా తీర్చిదిద్దుతానని పాలేరు ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి అన్నారు. నేలకొండపల్లి మేజర్ గ్రామపంచాయతీకి ముఖ్యమంత్రి 10 కోట్ల రూపాయల నిధులు కేటాయించడంపై ప్రత్యేక చొరవ, శ్రద్ధ చూపిన స్థానిక ఎమ్మెల్యే కందల ఉపేందర్ రెడ్డిని శనివారం స్థానిక పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ రాయపూడి నవీన్ ఆధ్వర్యంలో పాలకవర్గ సభ్యులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ నేలకొండపల్లి మేజర్ గ్రామపంచాయతీని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దేందుకు ప్రస్తుత 10 కోట్ల రూపాయల నిధులు సరిపోకపోతే మరో 10 కోట్లు కేటాయించేందుకు కృషి చేస్తానన్నారు. గ్రామంలో సైడ్ డ్రైన్లు నిర్మాణానికి రూ. 3 కోట్ల 6 లక్షలు, సిసి రోడ్ల నిర్మాణానికి రూ. 3 కోట్ల 5 లక్షలు, భక్త రామదాసు ధ్యాన మందిరం మౌలిక వసతులు, ఆధునీకరణ పనుల కోసం కోటి రూపాయలు, సెంట్రల్ లైటింగ్ నిమిత్తం కోటి 20 లక్షలు, ఖమ్మం రోడ్ లో బస్ షెల్టర్ నిర్మాణానికి రూ.10 లక్షలు, ఎస్సి బిసి కాలనీలో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ.15 లక్షలు, మసీదు యందు కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ.10 లక్షలు, కాంపౌండ్ వాల్ నిర్మాణానికి రూ.5 లక్షలు, ఎస్సీ కాలనీలో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ.15 లక్షలు, ఆటోలు, చెత్త డబ్బాలు, వాహనాల కొనుగోలు, షాపింగ్ కాంప్లె క్స్, వికలాంగుల భవనం, కబరస్థాన్ నిర్మాణం, కరెంట్ పోల్స్, ఎన్ఎస్పి ల్యాండ్ లో కమ్యూనిటీ హాల్ తదితర నిర్మాణాలకు 2 కోట్ల 14 లక్షల రూపాయలను కేటాయించినట్లు తెలిపారు. 10 కోట్ల రూపాయల



నిధులకు సంబంధించిన పనులను పంచాయతీ పాలకవర్గం సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. 10 కోట్ల రూపాయల నిధులు మంజూరు పట్ల సన్మానించిన పంచాయతీ పాలకవర్గానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ మరికంటి ధనలక్ష్మి, ఎంపీపీ వజ్జా రమ్య, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, గ్రామ సర్పంచ్ రాయపూడి నవీన్, ఉప సర్పంచ్ లక్కం ఏడుకొండలు, ఎంపీటీసీలు శీలం వెంకటలక్ష్మి, దోసపాటి కల్పన, సిడిసి చైర్మన్ నెల్లూరి లీల ప్రసాద్, కోటి సైదారెడ్డి, భాజ నాగేశ్వరరావు, రాయపూడి శ్రీనివాసరావు, వంగవీటి నాగేశ్వరరావు, గొలుసు రవి, దండా పుల్లయ్య, సిపిఐ(ఎం) మండల కార్యదర్శి కెవి రామిరెడ్డి, ఏటుకూరి రామారావు, కాంగ్రెస్ నాయకులు మామిడి వెంకన్న, షేక్ హుస్సేన్, తోళ్ళ బుచ్చాలు, సిపిఐ నాయకులు మారిశెట్టి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# నిరంతరం ప్రజాసేవకుడు కోటారెడ్డి

## – ఖమ్మం ఎంపీ నామ నాగేశ్వరరావు, ఎమ్మెల్యే సండ్ర

**తల్లాడ, మార్చి 4 (మనం న్యూస్):** తల్లాడ మండలం రామనుజవరం కేశవపురం ముద్దునూరు కుర్నవల్లి కలకొడిమా బస్వాపురం గ్రామలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఖమ్మం జిల్లా పార్లమెంటు సభ్యులు నామ నాగేశ్వరరావు, సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య హాజరై పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనను ప్రారంభోత్సవాలను చేశారు. ఈ సందర్భంగా నామ,సండ్ర మాట్లాడుతూ రామానుజరంలో రాష్ట్రంలోనే అతిపెద్ద శివుని విగ్రహం,అలాగే త్వరలో ప్రారంభించబోతున్న బుద్ధుని విగ్రహం, మినీ ట్యాంక్ బండ్, పల్లె ప్రకృతి వనం, వైకుంఠధామం, వీధి వీధికి రహదారులు, మంచినీటి సౌకర్యం, పట్టణాన్ని తలపించే వీధిలైట్లు మొదలగు పనులను ప్రభుత్వ నిధులతో పాటు సొంత నిధులను కూడా వెచ్చించి గ్రామాన్ని సస్యశ్యామలంగా ముందుకు తీసుకెళ్తున్నారని, నిరంతర ప్రజాస్వామికుడు శీలం కోటారెడ్డి అని వారు కొనియాడారు.అనంతరం రామనుజవరం సర్పంచ్ ఎంపీటీసీ దంపతులు శీలం కోటారెడ్డి- శివపార్వతిలు మామ చంద్రాలను సన్మానించి నూతన వస్త్రాలను బహుకరించారు అనంతరం మొక్కను నాటారు.ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ రాయల వెంకట శేషగిరిరావు, రైతుసమన్వయ సమితి



జిల్లా అధ్యక్షులు నల్లమల వెంకటేశ్వరరావు, ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు, జడ్పిటిసి దిరిశాల ప్రమీల, రామానుజవరం సర్పంచ్ శీలం కోటారెడ్డి, వైస్ ఎంపీపీ శీలం శివపార్వతి, దుగ్గిదేవర వెంకట లాల్, ఐలూరి ప్రదీప్ రెడ్డి ఎంపీడీవో బి. రవీందర్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ యన్నం శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపిటిసి పిల్లి కృష్ణయ్య, వార్డు సభ్యులు జంగం జయరాజు,కోడూరు సత్యనారాయణ, గ్రామస్తులు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# పాత పెన్షన్ విధానం ఓపిఎస్‌ను పునరుద్ధరణ చేయాలి

## – టీఎస్ యూటీఎఫ్ మండల అధ్యక్ష కార్యదర్శులు షేక్ మీరా హుస్సేన్

**మణుగూరు, మార్చి 4 (మనం న్యూస్) :** కేంద్ర ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం డీఎస్సీ 2003 టీచర్లకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి పాత పెన్షన్ విధానం ఓ పి ఎస్ ను పునరుద్ధరణ చేయాలని టి ఎస్ యు టి ఎఫ్ మణుగూరు మండల అధ్యక్ష కార్యదర్శులు షేక్ మీరా హుస్సేన్ కారంసీతారామయ్య లు రాష్ట్ర ప్రభుత్వాన్ని మణుగూరు మండల కార్యవర్గ సమావేశంలో డిమాండ్ చేశారు . ఫిబ్రవరి 4, 2023న మణుగూరు జిల్లా పరిషత్ కో ఎడ్యుకేషన్ పాఠశాలలో జరిగిన మణుగూరు మండల టీఎస్ యుటిఎఫ్ కార్యవర్గ సమావేశంలో టీచర్ల సమస్యలపై విస్తృతంగా చర్చించారు 2003 కంటే ముందు నోటిఫికేషన్ వచ్చి ఫలితాలు వచ్చి 2004 తర్వాత ఉద్యోగాలలో నియమితులైన ఉద్యోగులకు కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి నూతన పెన్షన్ విధానాన్ని తొలగించి పాత పెన్షన్ విధానాన్ని ఓ పి ఎస్ ను తిరిగి పునరుద్ధరించాలని కోరారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ



ఐటిడిఏ లో కూడా ప్రమోషన్లు ట్రాన్స్ఫర్స్ నిర్వహణకు షెడ్యూల్ను విడుదల చేయాలని కోరారు కొత్త పిఆర్సి కమిషన్ను వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసి జులై 1 2023 నుండి అమలయ్యేలా సత్వరం స్పందించి ఐ ఆర్ ప్రకటించాలని కోరారు .ఈ కార్యక్రమంలో మండల కోశాధికారి మే రెడ్డి ఇంద్రసేనారెడ్డి సంఘ సభ్యులు సిహెచ్ శ్రీనివాసరావు విజయలక్ష్మి స్వామి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులను ఆశీర్వదించిన నామ, సండ్ర



**తల్లాడ, మార్చి 4 (మనం న్యూస్):** తల్లాడ మండలం రామాను జవరం గ్రామంలో గ్రామ వార్డు సభ్యులు కోడూరు సత్యనారా యణ -రజనీ దంపతుల కుమార్తెలు శ్రీకళ-పూజిత ఓనీల అలంకరణ కార్యక్రమానికి హాజరై చిన్నారులను ఆశీర్వదించి దీవించారు.అనంతరం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు, సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య లకు వారి గృహంలో తేనీటి విందు అందించారు.ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ రాయల వెంకట శేషగిరిరావు, ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు, జడ్పిటిసి దిరిశాల ప్రమీల, వైస్ ఎంపీపీ శీలం శివపార్వతి, సర్పంచ్ శీలం కోటారెడ్డి, మాజీ ఉప సర్పంచ్ యన్నం శ్రీనివాస రెడ్డి, మాజీ ఎంపీటీసీ పిల్లి కృష్ణయ్య, వార్డు సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## మహాలక్ష్మి అమ్మవారికి పూజలు నిర్వహించిన సోయం వీరభద్రం

**దమ్మపేట, మార్చి 4 (మనం న్యూస్) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం సుధాపల్లి గ్రామంలో శ్రీ మహాలక్ష్మి అమ్మా వారి వార్షికోత్సవం సందర్భం గ శ్రీ లక్ష్మి నారాయణ కళ్యాణ మహోత్సవ కార్యక్రమం లో ముఖ్య అతిథి గా పాల్గొన్నా వై.యస్.ఆర్ తెలంగాణ పార్టీ జిల్లా అధ్యక్షులు



సోయం.వీరభద్రం వారికి అలయ కమిటీ సభ్యులు ఘనా స్వాగతం పలికి ఆహ్వానించి ,మహాలక్ష్మి అమ్మా వారి పూజ కార్యక్రమం లో పాల్గోని వేద బ్రాహ్మణులు ఆశీర్వచనాలు అందించారు.ఈ కార్యక్రమం లో ఆలయ కమిటీ సభ్యులు దాచేపల్లి.సతీష్,సత్యనారాయణ ,మధు,వెంకటరమణ,కురం అర్జునరావు,వెలకం.అంజి,శ్రీకాంత్ వైయస్ఆర్ తెలంగాణ పార్టీ నాయకులు తనికెళ్ళ. యేసుపాదం ,పానం.ధర్మయ్య,తధితరులు పల్గొన్నారు.

## జన చైతన్య యాత్ర బహిరంగ స్థలాన్ని పరిశీలించిన పొన్నం

**బోనకల్, మార్చి 4 (మనం న్యూస్) :** సిపిఎం బోనకల్ మండల కమిటీ సమావేశం స్థానిక ఆఫీసు నందు చిట్టి మోదు నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగింది



.ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఈనెల 17వ తారీకు నుండి సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా జన చైతన్య యాత్ర నిర్వహించటం జరుగుతుందని ఆ యాత్రలో జాతీయ నాయకులు పాల్గొంటారని ఆ యాత్ర బోనకల్ మండల కేంద్రానికి ఈనెల 22వ తారీఖున చేరుకుంటుందని ఆరోజు మండల కేంద్రంలో బహిరంగ సభ ఉంటుందని ఈ యాత్రలో 500 మంది కార్యకర్తలు యాత్ర అయిపోయేంతవరకు ద్విచక్ర వాహన లపై ర్యాలీ ఉంటుందని ఈ జనచైతన్య యాత్ర లో పార్టీ కార్యకర్తలు అభిమానులు సానుభూతిపరులు పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చింతలచెరువు కోటేశ్వరరావు మాట్లాడుతూ అప్పజెప్పిన బాధ్యతలు ఎవరికి వారు జాగ్రత్తగా నిర్వహించాలని తెలియజేశారు .ఈ సమావేశంలో మండల కార్యదర్శి దొండపాటి నాగేశ్వరరావు, మండల కమిటీ సభ్యులు ఏడునూతల లక్ష్మణరావు కొమ్మినేని నాగేశ్వరరావు మాజీ జెడ్పిటిసి ఎంపీపీ కొమ్ము శ్రీనివాసరావు ,తుళ్లూరి రమేష్ ,కొరివి వీరభద్రం ,జోనల్ గడ్డ సునీత, బంధం శ్రీనువాస్ గుగులోతు పంతు, తదితరులు పాల్గొన్నారు.

## పోరిక మౌనికకు పొంగులేటి అభినందనలు

**ఖమ్మం, మార్చి 4 (మనం న్యూస్) :** భద్రాచలం కు చెందిన ప్రముఖ వ్యాపారవేత్త వాణి కుమారి కుమార్తె పోరిక మౌనిక ఐపిఎస్ ట్రైనింగ్ ను విజయవంతం గా పూర్తి చేసుకొని తెలంగాణ రాష్ట్ర క్యాడర్ కు ఎంపిక కావడం పట్ల ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి శనివారం ఓ ప్రకటన లో హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.

# మహిళా దినోత్సవం నాడు

(మొదటి పేజీ తరువాయి)

జిల్లా కలెక్టర్ లతో  వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఐడిఓసి లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్, పోలీస్ కమీషనర్ విష్ణు ఎస్. వారియర్, అదనపు కలెక్టర్లు స్నేహాలత మొగిలి, ఎన్. మధుసూదన్, ఖమ్మం మునిసిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభి లతో కలిసి ఈ వీడియో సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా 2 లక్షల మందికి సిపిఆర్ శిక్షణ అందించాలని, హెల్త్ వర్కర్స్, స్వశక్తి మహిళా సంఘాలు, ఆర్టిసి సిబ్బంది, పోలీస్ సిబ్బంది, షాపింగ్ మాల్స్ , అపార్ట్మెంట్ నిర్వాహకులు, టీచర్స్ మొదలగు వివిధ వర్గాల ప్రజలకు శిక్షణ అందించడం జరుగుతుందని,  ప్రతి జిల్లాలో మార్చి 13 నుంచి సిపిఆర్ శిక్షణ ప్రారంభించాలని , స్థానిక మంత్రులు, ఎమ్మెల్యేలను భాగస్వామ్యం చేయాలని మంత్రి తెలిపారు. జిల్లాలో సిపిఆర్ శిక్షణ అందించేందుకు ప్రతి జిల్లాకు 5 నుంచి 7 గురు మాస్టర్ ట్రైయినర్లను అందుబాటులో ఉంచి ప్రతి రోజూ కనీసం 300 మందికి శిక్షణ అందించేలా కలెక్టర్ లు పర్యవేక్షణ చేయాలని, జిల్లాలో మండల స్థాయిలో శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని మంత్రి సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 1200 ఆరోగ్య కేంద్రాలలో ఏఈడీ యంత్రాలను 18 కోట్లు ఖర్చు చేసి ఏర్పాటు చేస్తామని మంత్రి పేర్కొన్నారు.

మార్చి 8న మహిళా దినోత్సవ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా 100 ఆరోగ్య కేంద్రాలలో ముందస్తుగా ఆరోగ్య మహిళా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని, భవిష్యత్తులో వీటిని మరింత విస్తరిస్తామని మంత్రి హరిష్ రావు తెలిపారు. ఆరోగ్య మహిళ క్రింద ప్రతి మంగళవారం 100 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్, బస్తిదవాఖానాలో మహిళల కోసం ప్రత్యేక క్లినిక్ ఏర్పాటు చేస్తామని అన్నారు. ఈ క్లినిక్ లో మహిళల కు  8 ప్యాకేజీ లో 57 రకాల పరీక్షలను చేయడం జరుగుతుందని,  ప్రాథమిక డయాగ్నొస్టిక్, క్యాన్సర్ స్క్రీనింగ్, వెయిట్ మేనేజ్మెంట్, మైక్రో న్యూట్రిషన్ డెఫిషియన్సీ, సెక్సువల్ ట్రాన్స్ మిటెడ్ ఇన్ఫెక్షన్, పిసిఓడి, రుతుస్రావ సమస్యలు, ఇన్ ఫెర్టిలిటీ మేనేజ్మెంట్, మెనోపాజ్ మేనేజ్మెంట్, ఐవి, యూటిఐపెల్విక్ ఇన్ ఫ్లమేంటరి డిసిజెస్ వంటి అంశాలు పరీక్షించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలో 26 జిల్లాలలో తెలంగాణ డయాగ్నిస్టిక్ అందుబాటులో ఉన్నాయని, ఏప్రిల్ చివరి నాటికి మరో 7 జిల్లాలో ఏర్పాటవుతాయని అప్పటి వరకు సమీప జిల్లాకు లింక్ చేశామని, శాంపిల్ ఇతర జిల్లా కేంద్రాలకు తరలించేందుకు అదనపు వాహనాలు సిద్ధం చేయాలని మంత్రి సూచించారు. మహిళలలో ఉన్న పోషకాల లోపం నివారణ కోసం క్లినిక్ లో డీ3, బీ12 తో పాటు ఇతర పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని,  అవసరమైన మందులు ఉచితంగా అందిస్తామని అన్నారు.  మహిళా క్లినిక్ లో క్యాన్సర్ స్క్రీనింగ్ జరుగుతుందని, అనుమానితులకు, లక్షణాలు ఉన్న వారికి  జిల్లా స్థాయిలో  మామోగ్రామ్, బయాప్సి, పాప్స్ మీర్, కోల్పోస్కోపి పరిక్షలు నిర్వహించి, క్యాన్సర్ నిర్ధారణ జరిగితే నిమ్స్ ఎంఎన్ జే లో చికిత్స అందించడం జరుగుతుందని తెలిపారు. మహిళా క్లినిక్ కు వచ్చే పేషెంట్ల వివరాలు ప్రత్యేక యాప్ లో నమోదు చేయడం జరుగుతుందని,  వీటిని రిఫరల్ ఆసుపత్రికి లింక్ చేస్తామని, జిల్లా ఆసుపత్రిలో ఇబ్బందులు కల్గకుండా హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని మంత్రి సూచించారు.మహిళా దినోత్సవం నాడు 2 సంవత్సరాల పెండింగ్ వడ్డి లేని రుణం బకాయిలు రూ. 650 కోట్ల నిధులు విడుదల చేయడం జరుగుతుందని, జిల్లా స్థాయి వేడుకలలో గ్రామీణ సంఘాలకు , మెప్మా సంఘాలకు చెక్ లు అందించాలని మంత్రి తెలిపారు.  రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకరరావు మాట్లాడుతూ, మహిళా దినోత్సవం నాడు వడ్డీ లేని రుణాలకు సంబంధించి చెక్కులను పంపిణీ చేయాలన్నారు. అభయహస్తం త్వరలో మంజూరు చేస్తామన్నారు. కంటి వెలుగు కార్యక్రమం విజయవంతంగా జరుగుతుందని, దీనికి సర్వత్రా మంచిపేరు వస్తున్నదని మంత్రి అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు బాగా జరుగుతున్నాయని, అందులో సాధారణ ప్రసవాలె ఎక్కువగా అవుతున్నాయని ఆయన అన్నారు.  అనంతరం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి జీవో 58, 59, 76, సోషల్ వెల్ ఫేర్ భూములు, డబల్ బెడ్రూం ఇండ్లు, పోడు భూముల పట్టాలు, ఆయిల్ పామ్ సాగు, తెలంగాణ కు హరితహారం తదితర అంశాలపై సమీక్ష చేసి, లక్ష్యాలను త్వరితగతిన పూర్తిచేయాలని కలెక్టర్లను ఆదేశించారు.  ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ మాట్లాడుతూ, ఆదేశాల మేరకు చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. జీవో 58 కు సంబంధించి పట్టాలు డౌన్లోడ్ చేసి, సిద్ధంగా ఉంచినట్లు, పంపిణీ ప్రారంభించనున్నట్లు తెలిపారు. జీవో 59 కు సంబంధించి 107 దరఖాస్తులవారు పూర్తి మొత్తం చెల్లించారని, మిగతా డిమాండ్ మొత్తం నెలాఖరుకు వసూలు చేయనున్నట్లు ఆయన అన్నారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డిఆర్డీఓ విద్యాచందన, డిఆర్వో ఆర్. శిరీష, జిల్లా వ్యవసాయ అధికారిణి విజయనిర్మల, జిల్లా ఉద్యానవన అధికారిణి అనసూయ, జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారిణి డా. బి. మాలతి, అదనపు డిసిపి ఎస్. సి. బోస్, ఆర్డీవోలు రవీంద్రనాథ్, సూర్యనారాయణ, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## యువత బలిదానాలతో...

(మొదటి పేజీ తరువాయి)

మద్దతు శీనన్నకు కావాలని కోరారు. యువత తలచుకుంటే ఏదైనా సాధ్యమనే విషయాన్ని రాబోయే ఎన్నికల ద్వారా మరోమారు నిరూపితం చేయాలని పిలుపునిచ్చారు. అధికారం ఉన్నా... లేకున్నా అన్ని విధాల శీనన్న అండదండలు ఉంటాయని యువతకు హామీ ఇచ్చారు. నిరుద్యోగుల పక్షాన నిలబడుతూ వారి కోసం శాంతియుతంగా పోరాటం చేస్తున్న రైట్ ఛాయిస్ మెండెం కిరణ్ కుమార్కు ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. యువతలో ఉత్తేజం కలిగింపజేసేందుకు ఇలాంటి సెమినార్లను ఏర్పాటు చేయడం అభినందనీయమని కిరణ్ కుమార్ను కొనియాడారు. రాబోయే రోజుల్లో కిరణ్ సహకారంతో పొంగులేటి శీనన్న ఆధ్వర్యంలో ఉమ్మడి ఖమ్మంజిల్లాలోని ప్రధాన ప్రాంతాల్లో జాబ్‌మేళాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. దీని ద్వారా అనేకమంది నిరుద్యోగ యువతకు ఉపాధి లభిస్తుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పొంగులేటిని గజమాలతో ఘనంగా సత్కారించారు.

# హరితహారంలో మొక్కలు నాటేందుకు వార్డుల వారిగా ప్రణాళికలు తయారు చేయాలి

**– జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**



**భద్రాద్రి కొత్తగూడెం, మార్చి 4 (మనం ప్రతినిధి) :** తెలంగాణకు హరితహారంలో మొక్కలు నాటేందుకు వార్డుల వారిగా ప్రణాళికలు తయారు చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ తెలిపారు . శనివారం ఐడిఓసి కార్యాలయంలో రెవిన్యూ , అటవీ , డిఆర్డిఓ, ఉద్యాన, వ్యవసాయమున్సిపల్ అధికారులతో హరితహారం , వేసవిలో మొక్కల సంరక్షణ చర్యలు , జిఓ 59 , 76 తదితర అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాల్టీలు , గ్రామ పంచాయతీల్లో ఏర్పాటు చేసిన నర్సరీల్లో మొక్కలు పెంపకంపై నివేదిక అందచేయాలని డిఆర్డిఓకు సూచించారు . మొక్కలు మొలకెత్తకపోతే వాటి స్థానంలో నారుతో మొలిచిన మొక్కలను పెట్టాలని చెప్పారు . ఈ దఫా జరుగనున్న హరితహారంలో నర్సరీలు , అటవీశాఖ ఆధ్వర్యంలో పెంచిన మొక్కలను వేయాలని , బయట నుండి కొనుగోలు చేసేందుకు అనుమతివ్వనని ఆయన స్పష్టం చేశారు . జిఓ నెం . 59 , 76 ఇంటి స్థలాల క్రమబద్ధీకరణకు వచ్చిన దరఖాస్తుల్లో 59 లో పెండింగ్ ఉన్న 47 , 76 లో పెండింగ్ ఉన్న 98 దరఖాస్తులు విచారణ ప్రక్రియను పూర్తి చేయాలని చెప్పారు . విచారణ ప్రక్రియ పారదర్శకంగా జరిగేందుకు ముగ్గురు అధికారులతో కమిటి వేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు . జిఓ 59 లో 358 స్థలాలకు మార్కెట్ విలువ ప్రకారం చెల్లింపు చేయాలని డిమాండ్ నోటీసులు జారీ చేశామని , నోటీసులు అందుకున్న యజమానులు సత్వరమే ప్రభుత్వ ఖజానాకు నిధులు చెల్లింపు చేయాలని చెప్పారు . నిధులు చెల్లిస్తే పట్టాలు జారీ ప్రక్రియ ప్రారంభిస్తామని , తదుపరి అట్టి స్థలానికి సంబంధించి పూర్తి హక్కులు వస్తాయని చెప్పారు . వేసవిలో మొక్కలు సంరక్షణకు వారంలో మూడు రోజుల పాటు నీళ్ల పోసే కార్యక్రమాన్ని చేపట్టాలని చెప్పారు . నర్సరీల్లో మొక్కల సంరక్షణకు షేడ్ నెట్లు ఏర్పాటు వేయాలని చెప్పారు . అటవీశాఖ ద్వారా పెంచుతున్న మొక్కల వివరాలు అందచేయాలని చెప్పారు . అవెన్యూ ప్లాంటేషన్లో ఏడు అడుగులు పై ఉన్న మొక్కలు మాత్రమే నాటాలని చెప్పారు . పామాయిల్ సాగు గురించి ప్రస్తావిస్తూ జిల్లాలో ఈ ఆర్థిక సంవత్సరం 16860 ఎకరాల్లో పామాయిల్ సాగు చేపట్టాలని లక్ష్యం కేటాయించుకోగా ఇప్పటి వరకు 14003 ఎకరాల్లో మొక్కలు నాటే కార్యక్రమం పూర్తయిందని , మిగిలిన 2857 మొక్కలు నాటే ప్రక్రియను రానున్న 15 వ తేదీ నాటికి పూర్తి చేయు విధంగా చర్యలు తీసుకోవాలని ఉద్యాన , వ్యవసాయ అధికారులకు సూచించారు . ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు , డిఆర్డిఓ మధుసూదన్ రాజు , వ్యవసాయ అధికారి అభిమన్యుడు , ఉద్యాన అధికారి జినుగు మరియన్న , డిపిఓ రమాకాంత్ , ఇల్లందు డిఎఫ్ఏ నీరజ్కుమార్ , డిఆర్డీ అశోకచక్రవర్తి , కొత్తగూడెం , భద్రాచలం ఆర్డీఓలు స్వర్ణలత , రత్న కళ్యాణి , పాల్వంచ తహసిల్దార్ రంగప్రసాద్ , ఇల్లందు తహసిల్దార్ క్రిష్ణవేణి తదితరులు పాల్గొన్నారు .

## మన ఊరు– మనబడి పనులను వేగవంతం చేయండి : ఎంఇఓ



**అన్నపురెడ్డిపల్లి, మార్చి 4 (మనం న్యూస్) :** మండల పరిధిలోని అన్నపురెడ్డిపల్లి, రామకృష్ణాపురం, పెంట్లం,రాజాపురం ప్రాథమిక ఉన్నత పాఠశాలలనుశనివారం మండల విద్యాశాఖాధికారి సత్తెనపల్లి సత్యనారాయణ సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఈనెల 15వ తారీకు లోగా పనులను పూర్తి చేయాలని పాఠశాల యాజమాన్య కమిటీ, ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు. తొలిమెట్టు కార్యక్రమం నిర్వహణ, మధ్యాహ్న భోజనం పథకాన్ని పరిశీలించామన్నారు. తొలిమెట్టు నిర్వహణ కార్యక్రమం నిర్లక్ష్యం చేసినట్లయితే సహించేది లేదని ఉపాధ్యాయులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సహచర విద్యార్థి కోసం చిన్నారుల దాతృత్వం స్ఫూర్తిదాయకం






**సత్తుపల్లి, మార్చి 4 (మనం న్యూస్) :** బుడిబుడి నడకలతో ముద్దు ముద్దు మాటలతో, నిత్యం పాఠశాలలో అందరి మన్ననలను పొంది తీవ్ర అనారోగ్యానికి గురై ఖమ్మం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఒకటవ తరగతి విద్యార్థి తోటకూర లికిన్ సాయి వైద్య చికిత్స నిమిత్తం పాత సెంటర్ ప్రాథమిక పాఠశాల చిన్నారులు తమ తల్లిదండ్రుల మరియు ఉపాధ్యాయుల సహకారంతో,  12,222 రూపాయలు సేకరించడం సమాజానికి స్ఫూర్తిదాయకమని సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్ అన్నారు. శనివారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిత్తలూరి ప్రసాద్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మహేష్ మాట్లాడుతూ, పేదరికంలో ఉన్న రామకృష్ణ, శాంతి ప్రియ దంపతుల కుమారుడు ఊపిరితిత్తుల వ్యాధితో, ఖమ్మం ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయాన్ని తెలుసుకున్న సహచర విద్యార్థులు తమ తల్లిదండ్రులకు విషయం చెప్పి ఉపాధ్యాయుల , పాఠశాల యాజమాన్య కమిటీ, కౌన్సిలర్ షేక్ మౌలాలి సహకారంతో సహచర విద్యార్థికి సహాయపడాలి అనే భావం, ప్రాథమిక విద్యా దశలోనే దాతృత్వం లక్షణాలను కలిగి ఉండటం అభినందనీయమని పేర్కొన్నారు. సత్తుపల్లి 18 వ వార్డు కౌన్సిలర్ గ్రాండ్ మౌలాలి సమక్షంలో విద్యార్థులు సేకరించిన విరాళాన్ని లిఖిన్ సాయి తల్లి శాంతిప్రియ కు మున్సిపల్ చైర్మన్ మహేష్ అందజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ షేక్ మౌలాలి మాట్లాడుతూ చిన్నారి లిఖిన్ సాయి వైద్య చికిత్స విషయంలో తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని, తమ వంతు సహకారాన్ని అందిస్తానని రోదిస్తున్న విద్యార్థి తల్లికి హామీ ఇచ్చి ఓదార్చారు.,ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు నరుకుళ్ల శ్రీనివాసరావు, ఎస్.ఎం.సి. చైర్మన్ పాశం వెంకటేశ్వరరావు, పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యులు ఆస్మా,  కవిత, శిరీష,లక్ష్మి, స్రవంతి, వాణి నాగూర్ బీ, అనీషా, అబ్దుల్లా, నాగుల్ మీరా, గురుమూర్తి, ఉపాధ్యాయులు నాగమణి, జయశ్రీ, లాల్ అహ్మద్, పవన్, నరసింహారావు  విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు..

## రైలు నుండి జారి కింద పడి మహిళా కూలి మృతి

**మధిర టౌన్, మార్చి 4 (మనం న్యూస్) :** మధిర రైల్వే స్టేషన్లో శాతవాహన సూపర్ ఫాస్ట్ ఎక్స్ ప్రెస్ కదులుతుండగా మహారాష్ట్రకు చెందిన కూలీలు ఎక్కుతున్న సమయంలో వారిలో నుండి మహిళ కాలుజారి ట్రాక్ మధ్యలో పడిపోయిన తీవ్ర గాయాలపాలైంది. ప్రభుత్వాసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందింది. అదే ట్రైన్ లో నుంచి దూకిన వ్యక్తి గాయాలయ్యాయి.

# ప్రమాద రహిత ప్లాంట్‌గా బిటిపిఎస్

## – జాతీయ భద్రత వారోత్సవాల ప్రారంభోత్సవంలో సిఈ బిచ్చన్న

**మణుగూరు, మార్చి 4 (మనం న్యూస్)** : ప్రమాద రహిత ప్లాంట్ గా బి టి పి ఎస్ తీర్చిదిద్దాలని భద్రత శాంతి ఉన్న ప్రాంతాలలో ఉత్పత్తి పదాలు అధికంగా ఉంటాయని సీఈ బిచ్చన్న అన్నారు శనివారం భద్రాద్రి పవర్ ప్లాంట్ (బి టి పి ఎస్) లో జాతీయ భద్రత వారోత్సవాలు నిర్వహించారు వారోత్సవాల భాగంగా అడ్మినిస్ట్రేటివ్ హాల్లో జరిగిన సమావేశంలో సి ఈ బిచ్చన్న మాట్లాడుతూ భద్రతా దినోత్సవాన్ని ఇంత ఘనంగా నిర్వహించి కార్మికులకు భద్రతపై అవగాహన కల్పిస్తున్న సేఫ్టీ విభాగం వారిని అభినందిస్తూ కర్మాగారంలో ఇకముందు ఎలాంటి ప్రమాదాలు జరగకుండా చూడాలని పలు సూచనలు చేయటం జరిగినది. అలాగే కర్మాగార మరియు కార్మిక భద్రత పై నిర్వహించిన స్లోగన్లు, వ్యాసరచన పోటీలు నిర్వహిస్తామన్నారు నేటి నుండి మార్చి 10 వరకు జాతీయ భద్రత వారోత్సవాలు సందర్భంగా పలు బహుముఖ




పోటీలు నిర్వహిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో స్టేజి వన్ ఎస్ ఈ టి శ్రీనివాసరావు స్టేజి 2 ఎస్ ఈ డబ్ల్యూ రమేష్ బాబు, అడ్మినిస్ట్రేటివ్ ఎస్ ఈ బి పార్వతి సిహెచ్ పి ఎస్ ఈ బి.సత్యనారాయణ ఎస్ ఈ సివిల్ రామ్మోహన్ రావు రాంప్రసాద్ శ్రీనివాసరావు బాబురావు అజిత్ ఫర్మర్ జి ఆనంద్ ప్రసాద్ ఇంజనీర్లు, కార్మికులు, ఆర్టీసన్లు మరియు ఉద్యోగులు పాల్గొన్నారు

# గుడిబండగా మారిన గ్యాస్ బండ...

## – బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రావుల సోమయ్య

**కరకగూడెం, మార్చి 4 (మనం న్యూస్):** మండల కేంద్రాల్లో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గ్యాస్ ధరలపంపై నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి అన్ని పంచాయతీల సర్పంచులు ముఖ్య కార్యకర్తలు హాజరై గ్యాస్ బండతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రావుల సోమయ్య మాట్లాడుతూ. బిజెపి ప్రభుత్వం సామాన్యులకు మధ్యతరగతి వాళ్లకు అవసరమైన నిత్యవసర సరుకులు వంటగ్యాస్ ధరలు తన ఇష్టానుసారంగా పెంచుతూ మధ్యతరగతి నడ్డి విడుస్తున్నారని ఆయన అన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న బిజెపి ప్రభుత్వాన్ని నరేంద్ర మోడీని గద్ద దించడమే ప్రభుత్వ లక్ష్యమని వారన్నారు. గ్యాస్ ధరలను తగ్గించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు. ఊకె రామనాథం, నరసింహారావు, సార సాంబయ్య, భూక్యార్జున్, సాధన పల్లి లక్ష్మీనారాయణ, చిట్టి మల్ల ప్రవీణ్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# పైథాన్ ఎస్సెంటిల్స్‌పై వర్క్‌షాప్

**సత్తుపల్లి, మార్చి 4 (మనం న్యూస్)** : స్థానిక సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వముచే ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న టాస్క్ వారిచే సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాలలో బిటెక్ మూడవ సంవత్సరం కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్(సియస్ఈ) చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులకు పైథాన్ ఎస్సెంటిల్స్ పై ట్రైనర్ యం.రాకేష్ రెడ్డి, హైదరాబాద్ నుంచి టాస్క్ ద్వారా గత 3 రోజు నిర్వహించిన వర్క్ షాప్ నేటితో ముగిసింది.ఈ వర్క్ షాప్ వలన కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ బ్రాంచీ విద్యార్థులు ప్రోగ్రామింగ్ స్కిల్స్ పెంపొందించుకోవడం, సాఫ్ట్వేర్ ఉద్యోగాలకు అర్హత సాధించటానికి మంచి నాలెడ్జ్ సంపాదించి ప్రభుత్వ, కార్పొరేట్ సంస్థల్లో కొలువులు సాధించదానికి ఉపయోగపడుతుందని ఉద్యోగం చేయడానికి కావలసిన నైపుణ్యం కోసం ప్రోగ్రామింగ్ స్కిల్స్ పై ట్రైనింగ్ అని ట్రైనర్ తెలియజేసారు,ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ దాసరి.ప్రభాకర్ రెడ్డి ,కళాశాల డైరెక్టర్ డాక్టర్.చెన్నుపాటి.విజయకుమార్ ,కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్:వుటుకూరి. శేషా రత్న కుమారి, కళాశాల కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగాధిపతి(సియస్ఈ)డాక్టర్ షేక్.యాకూబ్ , కళాశాల టాస్క్ఇంచార్జ్ బత్తిన సంతోష్ కుమార్, విద్యార్థినీ,విద్యార్థులు పాల్గొన్నారు.





# అంగన్వాడి బెస్ట్ టీచర్ అవార్డు పొందిన కళ్యాణపు రాణి

**బోనకల్, మార్చి 4 (మనం న్యూస్)** : మధిరలో జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగ ఉత్తమ అంగన్వాడి టీచర్ గా బోనకల్ మండలం సెక్టార్ 1 గోవిందపురం ఎల్ గ్రామానికి చెందిన అంగన్వాడీ టీచర్ కళ్యాణపు రాణి అదేవిధంగా బోనకల్ మండలం కలకోట సెక్టార్ 2 గ్రామానికి చెందిన షేక్ యాకూబీ చొప్పకట్లపాలెం గ్రామానికి చెందిన వెల్పర్ తులశమ్మ అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా సిడిపిఓ శాంతి శారద సూపర్వైజర్ రమాదేవి చేతుల మీదుగా ఉత్తమ టీచర్స్ గా అవార్డు తీసుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ ను సిడిపిఓ అడిషనల్ సిడిపిఓ సూపర్వైజర్ తదితరులు అభినందించారు



# తెలంగాణలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న అధికార పార్టీ

## – తెలంగాణ వైఎస్ఆర్ పార్టీ మండల అధ్యక్షుడు వాలూరి సత్యనారాయణ

**తిరుమలాయపాలెం, మార్చి 4 (మనం న్యూస్)** : తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కేసీఆర్ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ రాచరిక పాలన సాగిస్తుందని వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ మండల అధ్యక్షుడు వాలూరి సత్యం అన్నారు మండల కేంద్రంలో శనివారం పత్రిక విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని ఎర్రగడ్డ మేకల తండా పాతర్లపాడు చంద్రు తండా ఇస్లావతండ గ్రామాల్లో స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్ రాజశేఖరరెడ్డి విగ్రహాలను ఆయా గ్రామాల ప్రజలు రాజశేఖర్ రెడ్డి అభిమానులు విగ్రహాలు ఏర్పాటు చేసుకోగా అధికార పార్టీకి చెందిన ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి ఒత్తిడితో తిరుమలాయపాలెం మండలం లో ఉన్న గ్రామాల్లో అధికారులు విగ్రహాలను అనుమతులు లేవని తొలగించడం జరిగింది అర్ధరాత్రి సైతం అధికారులను పంపించి విగ్రహాలను తొలగించేందుకు చూశారని 75 సంవత్సరాల స్వతంత్ర భారతంలో ఎంతోమంది ముఖ్యమంత్రులు రాష్ట్రాలను పరిపాలించారు కానీ తెలంగాణలో ఉన్న అధికార పార్టీ ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ అధికారులను సైతం ఇబ్బందులు గురి చేస్తూ రాచరిక పాలన సాగిస్తుందని ఆయన అన్నారు. ప్రజాస్వామ్యంలో ఏ పార్టీ అయినా అధికారంలో ఉండవచ్చు కానీ ప్రజలకు సుపరిపాలన అందించి ప్రజల మనసు గెలుచుకోవాలి కానీ ఇలాంటి ప్రజావ్యతిరేక విధానాలు పడుతున్నారని అన్నారు. పాలేరులో వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో వైఎస్ షర్మిల గెలుస్తుందని ఓటమి భయంతోనే అధికార పార్టీ వారు ఈ విధంగా ప్రవర్తిస్తుందని ఆయన అన్నారు. పూర్తి అనుమతులు తీసుకొని మళ్లీ అదే గ్రామాలలో విగ్రహాలను ఏర్పాటు చేస్తామని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కొత్త బాలాజీ మండల పార్టీ ఉపాధ్యక్షుడు ఆలేటి రాములు పార్టీ ప్రధాన కార్యదర్శి అనబత్తుల కృష్ణ, మండల యువజన విభాగం అధ్యక్షులు దూదిమెట్ల వెంకట్ మహిళా అధ్యక్షురాలు వద్దిరాజు లక్ష్మి, , కొంగర వీరాంజనేయులు, ,మర్రి రవీందర్ రెడ్డి, పోలే పొంగు నరసింహారావు, షేక్ బాబు, బోండా వీరభద్రం, గడ్డం పెద్ద కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



# మాజీ సర్పంచ్ జర్పుల అమర్‌సింగ్ మృతి

## – నివాళులర్పించి ఆర్థిక సాయమందించిన పాలేరు ఎమ్మెల్యే సతీమణి విజయమ్మ

**తిరుమలాయపాలెం, మార్చి 4 (మనం న్యూస్)** : మండల పరిధిలోని చంద్రు తండా గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ జర్పుల అమర్ సింగ్ అనారోగ్యంతోమృతి చెందడంతో మృతి వార్త తెలుసుకున్న పాలేరు ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి సతీమణి కందాల విజయమ్మ అమర్ సింగ్ పార్థివదేహానికి పూలమాలలువేసి, ఘనంగా నివాళులర్పించి 10,000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు భాష బోయిన వీరన్న చందు తండ సర్పంచ్ బోడ మంచి నాయక్ బోడ రంగా తదితరులు పాల్గొన్నారు.



# ఉన్నం వెంకట నరసమ్మకు నివాళులర్పించిన సిపిఎం నాయకులు

**తిరుమలాయపాలెం, మార్చి 4 (మనం న్యూస్)** : తిరుమలాయపాలెం మండల పరిధిలోని దమ్మాయిగూడం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఉన్నం రాజశేఖర్ గారి నాయనమ్మ ఉన్నం వెంకట నర్సమ్మ ఇటీవల కాలంలో అనారోగ్యంతో మృతి చెందారు ఇట్టి విషయం తెలుసుకున్న సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను మండల కమిటీ సభ్యులు పద్మనాభల సుధాకర్ దొండేటి నిర్మల్ రావు దమ్మాయిగూడెం గ్రామానికి వెళ్లి ఉన్నం రాజశేఖర్ కుటుంబాన్ని పరామర్శించి ఉన్న వెంకట నరసమ్మ చిత్రపటానికి నివాళులు అర్పించారు



రాష్ట్ర విభజన హామీల అమలుకై 25 నుండి ఏప్రిల్ 5 వరకు

# సీపీఐ ప్రజా పోరు పాదయాత్ర

**– సీపీఐ జిల్లా కార్యదర్శి బి. విజయ సారధి**



**కురవి, మార్చి 4 (మనం న్యూస్) :** కొరివి మండల కేంద్రం నందు సిపిఐ నియోజకవర్గ కార్యాలయంలో బుడమ వెంకన్న అధ్యక్షతన జరిగిన పార్టీ నియోజకవర్గ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన విజయ సారధి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పడి తొమ్మిది సంవత్సరాలు పూర్తి అయిన నేటికీ పార్లమెంట్ సాక్షిగా ఇచ్చిన విభజన హామీలైన బయ్యారంలో ఉక్కు పరిశ్రమ కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ గిరిజన యూనివర్సిటీ లను ఏర్పాటు చేయకపోవడం కేంద్ర ప్రభుత్వ రాజకీయ దివాలా కోరు విధానానికి నిదర్శనమని అన్నారు మోడీ ప్రభుత్వం మోయలేని భారాలు వే స్తూ ప్రజా రంగ సంస్థలను కార్పొరేట్లకు కారు చౌకగా కట్టబెట్టడం దేవుడి పేరుతో కుల మత ప్రాంత విద్వేషాలను రెచ్చగొడుతూ మరోపక్క రాజ్యాంగ సంస్థలను దుర్వినియోగం చేస్తూ ప్రతిపక్ష పార్టీలను అస్థిరపరిచే విధానాలను అవలంబిస్తుందని తీవ్రంగా విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ సాక్షిగా ఇచ్చిన రాష్ట్ర విభజన హామీల అమలుకై ఈనెల 25 నుండి ఏప్రిల్ 5 వరకు కొనసాగే సిపిఐ ప్రజా పోరు పాద యాత్ర జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయ సారధి పిలుపునిచ్చారు. సిపిఐ ప్రజా పోరు పాదయాత్రల ను ను ప్రజలు పెద్ద ఎత్తున విజయవంతం చేసి కేంద్ర ప్రభుత్వ విధానాలకు చరమగీతం పాడడానికి తోడ్పడాలని పిలుపు చారు . ఈ సమావేశంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు పోగుల శ్రీనివాస్ గౌడ్ ,నెల్లూరు నాగేశ్వరరావు ,కొరవి మండల కార్యదర్శి కరణం రాజన్న, చిన్న గూడూరు మండల కార్యదర్శి గంజి శేషాద్రి రెడ్డి, బుర్ర సమ్మయ్య ,దొంతు స్టాలిన్ ,తురక రమేష్ ,దొంతు రామ్మూర్తి ,బొల్లం ఉప్పలయ్య, నర్సింగ్గం గురవయ్య ,రవి ,దూది కట్ల సారయ్య ,నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# సదరమ్ సర్టిఫికెట్ ఉన్న వారందరికీ బస్ పాస్‌లు ఇవ్వాలి

**– టి.ఎస్.ఆర్.టి.సి డిపో మేనేజర్ కి వినతిపత్రం**



**కురవి, మార్చి 4 (మనం న్యూస్) :** కురవి మండల కేంద్రంలో గ్రామపంచాయతీలో ఏర్పాటు చేసిన దివ్యాంగుల బస్ పాస్ మేళా లో సదరమ్ సర్టిఫికెట్ ఉన్న వారందరికీ బస్ పాస్ లు ఇవ్వాలని. వికలాంగుల హక్కుల జాతీయ వేదిక మహబూబాబాద్ జిల్లా కమిటీ తరపున టి.ఎస్.ఆర్.టి.సి బస్ డిపో మేనేజర్ మహబూబాబాద్ జంగాల విజయ్ కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎన్.పి.ఆర్.డి జిల్లా కార్యదర్శి సయ్యద్ ఖాజా మాట్లాడుతూ. అన్ని రకాల వైకల్యాలు కలిగి 40 శాతం ఉన్న వారందరికీ ఉచిత బస్ పాస్ లు మంజూరు చేయాలని అన్నారు. ప్రస్తుతం బుద్ధిమాంధ్యం, మెంటల్, చెవిటి,మూగ, అందులకు ఈ మధ్య కాలంలో ప్రభుత్వం కొత్తగా జారీచేసిన జీవోని రద్దు చేసి పైన తెలిపిన వైకల్యాలు కలిగిన వారందరికీ న్యాయం చెయ్యాలన్నారు. గతంలో జిల్లా సిటీ, బస్ పాస్ లు అలాగే మెట్రో నగరాలలో కూడా అందుబాటులోకి తీసుకోవచ్చారు. మరల తిరిగి ప్రభుత్వం పునఃరుద్ధరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రడం గౌరమ్మ, కర్నాటి మల్లికార్జున్, బత్తిని వెంకన్న, ఈర్రి యాకయ్య, ఎల్లావుల ఉపేందర్, సిరి గద్దె పద్మ, నేలమర్రి మణెమ్మ, నీలం అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# భవిష్యత్ అవసరాలకై రోడ్డు విస్తరణ

**– కాలనీ వాసులు స్వచ్ఛందంగా సహకరించాలి**
**– మునిసిపల్ చైర్పర్సన్ గుగులోత్ సింధూర రవి**



**మరిపెడ, మార్చి 4 (మనం న్యూస్) :** పట్టణ అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ అని అందులో భాగంగానే పెరుగుతున్న పట్టణానికి అనుగుణంగా రవాణ సదుపాయం మెరుగు పర్చేందుకు రోడ్ల విస్తరణ ఆవశ్యకమని మునిసిపల్ చైర్పర్సన్ గుగులోత్ సింధూర రవి, కమిషనర్ సత్యనారాయణ, స్థానిక కౌన్సిలర్ ఊరుగోండ శ్రీనివాస్ అన్నారు. శనివారం వారు ఉన్నతాధికారుల ఆదేశానుసారం రామావిలాస్ వీధి రోడ్డు విస్తరణ పనులను ప్రారంభించారు. ఈ క్రమంలో కాలనీ వాసులకు రోడ్డు విస్తరణ ప్రాధాన్యతను వివరించారు. అనంతరం అధికారులు చూపించిన ప్లానింగ్ ప్రకారం గృహ యజమానులు తమ తమ ఇళ్లను సరిదిద్దుకోవాలని సూచించారు. ఎవరిని ఇబ్బంది పెట్టాలని, స్వార్థ ప్రయోజనాల కోసం ఇళ్లను తొలగించటం లేదని భవిష్యత్లో జనాభా పెరుగుదలను దృష్టిలో పెట్టుకుని రోడ్డు విస్తరణ చేయటం జరుగుతుందన్నారు. రోడ్డు విస్తరణ జరగటం వల్ల స్థానికులకు ఇబ్బంది కలిగినా వచ్చే 50ఏళ్ల వరకు మెరుగైన సౌకర్యాలు అందుతాయన్నారు. ప్రధానంగా మార్కెట్, రెండు కళాశాలలు, ఓ మోడల్ పాఠశాల కళాశాల ఉండటంతో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తున్నాయని, ఈ రోడ్డు విస్తరణతో అన్ని సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. దీంతో మార్కెట్ కాలనీ వాసుల భూముల ధరలు కూడా పెరిగే అవకాశముందన్నారు. ఇప్పటికే గత రెండేళ్లుగా రోడ్డు విస్తరణ గురించి అందరితో చర్చించామని, ప్రజల అభిష్టం మేరకు 40ఫీట్ల మేర రోడ్డు విస్తరణ చేయనున్నట్లు స్పష్టం చేశారు. అదే విధంగా తొలుత ఎస్సారెస్పీ కాలువ నుంచి ప్రధాన రహదారి వైపు 100మీటర్ల వరకు అడ్డంగా ఉన్న గోడల తొలగింపు, అనంతరం డ్రైయిన్, వాటర్లైన్, కరెంటు వ్యవస్థ పునరుద్దరణ, సీసీ రోడ్డు నిర్మించటం జరుగుతుందన్నారు. అంచెలంచలుగా 100మీటర్ల చొప్పున ప్రధాన రహదారి వైపునకు రోడ్డు పనులు కొనసాగుతాయన్నారు. రోడ్డు నిర్మాణం అనంతరం రామావిలాస్ రూపు రేఖలు పూర్తిగా మారిపోతాయని, మరిపెడకు ప్రధాన వీధిగా ఉంటుందని, భవిష్యత్లో మంచి మంచి కమర్షియల్ కాంప్లెక్స్లు వచ్చే అవకాశాలు కూడా ఉంటాయన్నారు. భావి తరాల అభివృద్ధికి అందరూ సహకరించాలని కోరారు.

# మనం మహబూబాబాద్

## పోలీస్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



**మహబూబాబాద్ టౌన్, మార్చి 4 (మనం న్యూస్) :** మహబూబాబాద్ టౌన్ లో గల ఎన్ టి ఆర్ స్టేడియం నందు 2 రోజుల పాటు జరగనున్న పోలీస్ క్రికెట్ టోర్నమెంట్ శనివారం ప్రారంభమయింది. ఈ కార్యక్రమం శని ఆది వారాల్లో పూర్తవుతుందని మొత్తం 4 జట్లు ఇందులో పాల్గొంటున్నాయి అని వారు తెలిపారు. మహబూబాబాద్ సబ్ డివజన్, తొర్రూరు సబ్ డివజన్, డిఐఆర్, డిపిఓ ఈ నాలుగు జట్లు తలపడనున్నాయి మొదటి మ్యాచ్ మహబూబాబాద్ సబ్ డివజన్ వర్సెస్ తొర్రూరు సబ్ డివిజన్ తలపడ్డాయి. మొదట మహబూబాబాద్ సబ్ డివిజన్ 75 పరుగుల నిర్దేశిత లక్ష్యంని ప్రత్యర్థి ముందు వుంచగ తొర్రూరు సబ్ డివిజన్ జట్టు అదే 75 పరుగులు చేసి సూపర్ ఓవర్ దిశగా మ్యాచ్ ని ఉత్కంఠ భరితంగా మార్చేశారు. సూపర్ ఓవర్ లో తొర్రూరు సబ్ డివిజన్ 8 పరుగులు చేశారు దీనికి బదులుగా మహబూబాబాద్ సబ్ డివిజన్ 4 బంతులలోనే నిర్దేశిత లక్ష్యం ఛేదించి విజేతగా నిలిచింది.. కార్యక్రమం ముఖ్య అతిథిగా ఎస్పీ శరత్ చంద్ర పవార్ విచ్చేసారు.

## రెడ్యానాయక్‌తోనే గ్రామాల సర్వతోముఖాభివృద్ధి ....

**– బిఆర్ఎస్ కురవి మండల అధ్యక్షులు తోట లాలయ్య**



**కురవి, మార్చి 4 (మనం న్యూస్) :** నేడు కురవి మండలం రాజోలు గ్రామంలో డోర్నకల్ నియోజకవర్గ గౌరవ శాసన సభ్యులు శ్రీ డి ఎస్ రెడ్యా నాయక్ సహకారంతో మంజూరైన సీసీ రోడ్డు పనుల ను ప్రారంభించారు .ఇట్టి కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ షేక్. మస్తాన్, పార్టీ అధ్యక్షుడు ఈడిగపల్లి. వీరేందర్ , ఎంపిటిసి రడం వీరన్న,ఉప సర్పంచ్ అంబటి విష్ణు, సొసైటీ చైర్మన్ బసనబోయిన వెంకన్న , వార్డు సభ్యులు రాచగొల్ల సత్యనారాయణ ,నల్ల ఉపేందర్ ,అత్తునూరి నాగన్నగుంటుక యాదగిరి,పాశం వెంకన్న సత్యనారాయణ,మేకల మల్లయ్య ,మక్కల ఎల్లయ్య, గద్దల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఐకెపి భవనం పరిశీలించిన జెడ్పీటీసి బండి వెంకట్‌రెడ్డి.....



**కురవి, మార్చి 4 (మనం న్యూస్) :** కురవి మండల కేంద్రంలోని నూతన ఐకెపి, శ్రీశక్తి భవనము, ఉపాధి హామీ భవనము, పనులు పూర్తయిన నేపథ్యంలో పనులను పరిశీలించి, ప్రారంభానికి సిద్ధమైన పనులను పరిశీలించిన కురవి జెడ్పీటిసి బండి వెంకట్ రెడ్డి, ఎంపీపీ గుగులోతు పద్మరవినాయక్ , ఐకెపి ఎపిఎం కిరణ్, ఉపాధి హామీ ఏపీఓ ఏకాంబరం, పంచాయతీ రాజ్ శాఖ ఏఈ శ్రీనివాస్, ఐకెపి మహిళలు పాల్గొన్నారు.

## టిడబ్ల్యూజేఏ రాష్ట్ర ప్రథమ మహాసభను జయప్రదం చేయండి

**– టిడబ్ల్యూజేఏ మహబూబాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు బాలాజీ నాయక్**



**పెద్దవంగర, మార్చి 4 (మనం న్యూస్) :** టిడబ్ల్యూజేఏ రాష్ట్ర ప్రథమ మహా సభను జయప్రదం చేయాలని టిడబ్ల్యూజేఏ మహబాద్ జిల్లా ఉపాధ్యక్షులు పానుబోతు బాలాజీ నాయక్ పిలుపునిచ్చారు. మార్చి 5వ తేదీన ఆదివారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్నా మొదటి రాష్ట్ర మహా సభను జిల్లా కేంద్రంతో పాటు తోర్రుర్ డివిజన్, వివిధ మండలలో పనిచేస్తున్న గిరిజన జర్నలిస్ట్ సహోదరులు ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# అందరి బంధువుగా శ్రీనన్నను ఆదరించండి

**– అందరిని ఆదుకోవడం శ్రీనన్న లక్ష్యం**

**– తెలంగాణ ప్రభుత్వంలో అభివృద్ధి జరిగిందా... మాటలకే తప్ప చేతలు శూన్యం**

**– మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి**





**బయ్యారం, మార్చి 4 (మనం న్యూస్) :** అందరి బంధువుగా శ్రీనన్నను ఆదరించండి. నిరు పేదలకు భరోసా కల్పించేందుకు మీ ముందుకు వచ్చానని మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిఅన్నారు శనివారం మండల కేంద్రంలో శ్రీనివాస రెడ్డి బద్రాద్రి కొత్తగూడెం జిల్లా చైర్పర్సన్ కోరం కనకయ్యల క్యాంపుకార్యాలయాన్ని ప్రారంభించిన అయన మాట్లాడుతూ.... గడిచిన ఎనిమిది సంవత్స్నర కాలంలో తెలంగాణ ప్రభుత్వంలో నాయకుల మాటలకు , ఆలోచనలు కళలకే పరిమితమైనామే తప్ప ఆచరణ లో మాత్రం ఐదు శాతం కూడా ఈ ప్రాంతం అబివృద్ధికి నోచుకోలేదని విమర్శించారు , అభివృద్ధే లక్ష్యంగా పార్టీల కు అతీతంగా మనందరం కలిసి పనిచేద్దామని, మీ సూచనల సలహాల మేరకు నడుచుకుంటానని మాజి ఎంపి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. రాజకీయాలకు అతీతంగా ఏనాడైనా నాయకులు ఈ ప్రాంత అభివృద్ధికి పాటు పడ్డారా అని ప్రశ్నించారు. ఇల్లందు నియోజక వర్గంలో ఆదివాసులు , గిరిజనులు , గిరిజనేతరుల ఏమైనా అభివృద్ధి ఫలాలు అందాయా అని ప్రశ్నించారు. రైతులకు రుణ మాఫీ, డ్వాక్రా మహిళలకు వడ్డీలేని రుణాలు అందాయా, విద్యార్ధులకు ఫీజు రియంబర్సమెంటు , దళితులకు మూడు ఎకరాల భూమి, డబుల్ బెడ్ రూంవచ్చాయా అని ప్రశ్నించారు .ఎన్నికలు వచ్చాయంటే పేపర్ల కే తప్ప ఆచరణలో లేవని రాబోయే రోజుల్లో బిఆర్ ఎస్ ప్రభుత్వాన్ని ఎక్కడ ఉంచాలో మీరే నిర్ణయం తీసుకోవాలనిమనా ఎన్నికల కోసం ఆరాటంకాదు రాబోయే రోజుల్లో మీకు అందు బాటులో ఉంటూ ఎల్ల వేళల అండదండలు అందిస్తూ మీ కష్ట నష్టాల్లో పాలు పంచుకుంటామని అక్కడికి వచ్చిన ప్రజా ప్రతినిధుల , ప్రజలకు , మాకుటుంభ సభ్యులకు హామి ఇచ్చారు . ఉమ్మడి ఖమ్మం జిల్లాలో, ఇల్లందు నియోజక వర్గంలోనే కొన్ని కార్యాలయాలను ప్రారంబించాం మరి కొన్నింటిని త్వరలో ప్రారంబోత్సవం చేసుకుందామని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం జెడ్పి చైర్మన్ ,మాజి ఎమ్మెల్యే కోరం కనకయ్య , మండల సర్పంచ్ ల సంఘం అద్యక్షుడు పోలే బోయిన వెంకటేశ్వర్లు , రసమల్ల నాగేశ్వరరావు నాయకులు సంకు సత్తిరెడ్డి , వన్నం రామారావు , మాజి టిఆర్ ఎస్ మండల అద్యక్షుడు రెంటాల బుచ్చిరెడ్డి, సర్పంచులు, ఎంపిటిసి లు సనప సోమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పలు సమస్యలపై మంత్రి ఎర్రబెల్లిని కలిసిన బిఆర్ఎస్ నాయకులు



**పెద్దవంగర, మార్చి 4 (మనం న్యూస్) :** గ్రామంలో ఉన్న పలు సమస్యలపై మంత్రి ఎర్రబెల్లి దయాకర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన బిఆర్ఎస్ నాయకులు, శనివారం రోజున మండలంలోని వడ్డేకొత్తపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మరియు ఆర్డబ్ల్యూఎస్ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావును పర్వతగిరిలో కలిసి పుష్పగుచ్చం ఇచ్చి,గ్రామంలో ఉన్నటువంటి పలు సమస్యలపై వివరించారు, గ్రామంలో సిసి రోడ్లు, సైడ్ డ్రైనేజ్, నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ లు కట్టుకునే విధంగా మూడు లక్షల రూపాయల కొత్త స్కీం, గ్రంథాలయం, క్రీడా ప్రాంగణం, కుల సంఘాల భవనాలు, మినరల్ వాటర్ ప్లాంట్, ఫార్మేషన్ రోడ్లు అన్నింటికి ఎక్కువ నిధులు ఇచ్చి అభివృద్ధి చేయాలని కోరగా మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సానుకూలంగా స్పందించారని తెలిపారు, ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జాటోత్ వెంకన్న, మాజీ ఎంపిటిసి దంతాలపల్లి రవి, మండల బీసీ సెల్ అధ్యక్షులు బండారి వెంకన్న, మండల ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి దంతాలపల్లి ఉపేందర్, మైనార్టీ నాయకులు సైదులు, పంచాయతీ కోఆప్షన్ సభ్యులు కేశబోయిన మల్లయ్య, నాయకులు దంతాలపల్లి సోమనరసయ్య, ఎల్లయ్య, లక్ష్మయ్య,సోమయ్య, శ్రీను, వెంకటనర్సు, జాటోత్ బాలాజీ, సోమ్లా, తురక కృష్ణఫర్, చట్టు సుధాకర్, మచ్చ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పెంచిన గ్యాస్ సిలిండర్ ధరలు వెంటనే తగ్గించాలి



**బయ్యారం, మార్చి 4 (మనం న్యూస్) :** కేంద్ర ప్రభుత్వం గ్యాస్ సిలిండర్లపై పెంచిన చార్జీలను తగ్గించాలని మండలంలోని గంధంపల్లి లో శనివారం మహబూబాబాద్ ఇల్లందు ప్రధాన రహదారి పైకాంగ్రెస్ పార్టీఆధ్వర్యంలో నిరసనకార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో బయ్యారం మండలం మాజీ ఎంపీపీ కిషన్ నాయక్ మండల నాయకులు జూలకంటి సీతారాం రెడ్డిమాట్లాడుతూ... సామాన్య ప్రజలపై అదనపు భారం మోపాలనే కేంద్ర ప్రభుత్వం ఇలాంటి నిర్ణయాలు తీసుకున్నాదని, కాంగ్రెస్ పాలనలో ఎప్పుడు ఐదు వందలు దాటని గ్యాస్ ఇప్పుడు మోడీ హయాంలో పదకొండువందలయాభై దాటిందని అన్నారు. పేద మధ్యతరగతులకు పెనుభారంగా మారిన గ్యాస్ సిలిండర్ ధరలను తగ్గించకుంటే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దశల వారిగా పోరాటాలు చేస్తామని హెచ్చరించారు.అనంతరం మోడీ దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈకార్యక్రమంలో బయ్యారం సోషల్ మీడియా కోఆర్డినేటర్ కొల్లిపాక రవి మండల నాయకులు బొమ్మ కంటి రాంబాబు బూత్ ఎన్ రోలర్ మాతంగి ఉపేందర్ వెంకటేశ్వర చారి మండల యూత్ ప్రెసిడెంట్ చాట్ల సంపత్ సింగారం గ్రామ కమిటీ అధ్యక్షుడు గంగావత్ రవి నాయక్ గంగావత్ రాములు నున్న రామయ్య డాక్టర్ రాజగోపాల్ రావు నవీన్ సాంబ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐ రాజును మర్యాదపూర్వకంగా కలిసిన ప్రెస్ క్లబ్ సభ్యులు



**పెద్దవంగర, మార్చి 4 (మనం న్యూస్) :** పెద్దవంగర నూతన ఎస్ఐగా పిల్లల. రాజు బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా శనివారం రోజున పెద్దవంగర మండల ప్రెస్ క్లబ్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం ఇచ్చి శాలువాతో సత్కరించారు, ఈ సందర్భంగా ఎస్ఐ రాజు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఎలాంటి సమస్య వచ్చినా తనను సంప్రదించవచ్చని, మండలంలో ఎక్కడ కూడా శాంతిభద్రతలకు ఆటంకం కలిగిస్తే సహించబోనని, ప్రతి ఒక్కరూ శాంతి భద్రతలను దృష్టిలో పెట్టుకొని సమన్వయ పరుచుకుంటూ పనిచేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పెద్దవంగర ప్రెస్ క్లబ్ మండల అధ్యక్షులు గుల్లపల్లి సదానందం, గౌరవ అధ్యక్షులు బోగోజు భద్రయ్య చారి, ప్రధాన కార్యదర్శి పానుగోతు బాలాజీ, ఉపాధ్యక్షులు జాటోత్ సుధాకర్, కోశాధికారి కుమ్మరి రామ్మూర్తి, కార్యవర్గ సభ్యులు రాయరపు రాజు, యాసారపు భాస్కర్, గంగారపు మధు, కందుల శ్రీశైలం, రత్నాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పదిలో ఉత్తమ ఫలితాలను సాధించాలి

**– జిఈసిఓ విజయ కుమారి**



**మరిపెడ, మార్చి 4 (మనం న్యూస్) :** ఎదవతరగతి ఫలితాల్లో కేజీబీవి విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని జి ఈ సి ఓ విజయ్ కుమారి అన్నారు. శనివారం ఆమె మరిపెడ మండలంలోని గిరిపురం కేజీబీవీ పాఠశాలను ఆకస్మికంగా సందర్శించారు. పాఠశాలలో నిర్వహించబోయే డ్రైయిన్ పనులను పరిశీలించారు. విద్యార్థులకు భోజనంలో అందిస్తున్న మెనూ సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ఆమె మాట్లాడుతూ కష్టపడి చదివితే మంచి ఫలితాలు వస్తాయని ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. 2023 పదవ తరగతి పరీక్ష ఫలితాలలో కేజీబీవీ మంచి ఫలితాలను రాబట్టాలని ఆకాంక్షించారు. పదో తరగతి విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని ప్రిన్సిపాల్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఈ అరుణ్ కుమార్, మరిపెడ తహసిల్దార్ పిల్లి రాంప్రసాద్, కేజీబీవీ ప్రిన్సిపాల్ చల్లూరి మాధవి, అధ్యాపక బృందం విద్యార్థులు తదితరులు ఉన్నారు.

# అంతర్గత సిసి రోడ్లకు శంకుస్థాపన



**గార్ల, మార్చి 4 (మనం న్యూస్) :** తండాల్లో పల్లెల్లో అంతర్గత రోడ్ల నిర్మాణమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకెలుతున్నదని చిన్న బంజర గ్రామ పంచాయతీ సర్పంచ్ బానోత్ ఉష బాలు నాయక్ అన్నారు. శనివారంనాడు గార్ల మండల పరిధిలోని చిన్న బంజర గ్రామంలో 10 లక్షల రూపాయలతో ఎన్.ఆర్.ఇ.జి.ఎస్ నిధుల నుండి సర్పంచ్ ఉష సిసి రోడ్లకు శంకుస్థాపన చేశారు.అనంతరం సర్పంచ్ ఉష మాట్లాడుతూ కెసిఆర్ పరిపాలనలో తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలచిందన్నారు.తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలను చూసి పక్క రాష్ట్రాల ముఖ్యమంత్రి అబ్బురపోతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో గార్ల మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గంగావత్ లక్ష్మణ్ నాయక్, బానోత్ బాలు నాయక్, వార్డు సభ్యులు నరేష్, ప్రసాద్, తరుణ్,గ్రామ పెద్దలు గిరిలాల్, తులసిదాస్, లింగ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మహబూబాబాద్‌లో కబ్జాల పర్వం

**మహబూబాబాద్ టౌన్, మార్చి 4 (మనం న్యూస్) :** మహబూబాబాద్ టౌన్ చుట్టూ పక్కల ఉన్న ఖాళీగా ఉన్న భూముల పై బడ బాబులా కళ్ళు పడిపోయాయా ? మహబూబాబాద్ టౌన్ లో ఏ చోట చూసిన ఎవరి నోట విన్న బడా నేతలు వారి బంధువులు అనుచరుల పేరుతోనే ఈ కబ్జాల పర్వం కొనసాగుతోంది అంటున్నారు అమాయకులైన జనాలు. ఏమి తెలియని జనాలను పీడిస్తూ వారికి ఎవరు అండ లేకుండా చూసుకొని ఇలా అగత్యాలకు పాల్పడుతున్నారు. టౌన్ పరిసరాలలో భూమి ఉండి దూరంగా ఉంటున్న జనాల విషయనికైతే వారి భూమిని మర్చిపోవాల్సిందే అంటున్నారు ఇక్కడే జనం ముఖ్యంగా మధ్యతరగతి గిరిజనులు, ఆదివాసీలు ఎవ్వరిని వదలట్లేదు. దీనికి పై అధికారుల అండదండలు పుష్కలంగా ఉన్నాయని వినికిడి. ఏ విధమైన నోటీసులు గాని లేకుండానే ప్రజల వద్దకు వచ్చి వారి స్థలాల్లో ఆక్రమిస్తూ పై అధికారుల పేర్లు చెప్పుకుంటున్నారని అక్కడే వారు వాపతున్నారు

# మహిళా దినోత్సవం రోజున మహిళలకు వడ్డీ లేని రుణాలు

## – రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు






**మహబూబాబాద్, మార్చి 4 (మనం ప్రతినిధి):** మహిళా దినోత్సవం రోజున మహిళలకు 650 కోట్ల వడ్డీ లేని రుణాలను అందించనున్నామని రాష్ట్ర ఆర్థిక వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు తెలిపారు. శనివారం కలెక్టర్ కార్యాలయం లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో హైదరాబాదు నుండి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఆధ్వర్యంలో రాష్ట్ర ఆర్థిక శాఖ మాత్యులు తన్నీరు హరీష్ రావు రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి మంచినీటి సరఫరా శాఖామాత్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు పాల్గొని జిల్లా కలెక్టర్లతో కంటి వెలుగు సి పి ఆర్ ఆరోగ్య మహిళ వంటి అంశాలపై సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శశాంక మాట్లాడుతూ కంటి వెలుగు కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతుందని తెలిపారు. అనంతరం మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ మార్చి 8 అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని 2018 –19, 2019– 20 సంవత్సరాలకు గాను 650 కోట్లను వడ్డీ లేని రుణాలు అందజేయనున్నామన్నారు.ఇటీవల సోషల్ మీడియాలో వచ్చిన ఆకస్మాత్ గుండె నొప్పితో కింద పడిపోయే వాళ్ళను రక్షింపజేసే ప్రక్రియను చూడగలిగామని, దానిని దృష్టిలో పెట్టుకుని సిపిఆర్ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టి ప్రజల్లో అవగాహన కల్పించేందుకు జిల్లాకు ఐదుగురు మాస్టర్ ట్రైనీలను శిక్షణ ఇప్పించి పంపించడం జరుగుతున్నది అన్నారు. ఆరోగ్య మహిళా కార్యక్రమం పై మాట్లాడుతూ మహిళలు వ్యాధుల బారిన పడకుండా వారికి ముందస్తుగా పరీక్షలు నిర్వహించి తగిన చికిత్స అందించేందుకు ప్రభుత్వం మార్చి 8న మహిళా దినోత్సవం నాడు వంద ఆరోగ్య మహిళ కేంద్రాలనుప్రారంభిస్తుందని, ప్రతి మంగళవారం ఈ కేంద్రాలలో మహిళలకు పరీక్షలు నిర్వహించి తదుపరి చికిత్స అందించేందుకు చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ఆర్థిక, వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్ రావు అన్నారు.మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ మహిళా దినోత్సవాన్ని ప్రతి నియోజకవర్గంలో పెద్ద ఎత్తున నిర్వహించాలన్నారు ప్రభుత్వ ఆసుపత్రులలో కాన్పులు సంఖ్య పెంచడమే కాకుండా సాధారణ కానుపులు జరిగే విధంగా చర్యలు తీసుకోవడం వైద్యులను అభినందించారు త్వరలో అభయహస్తం కూడా ఇస్తామన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఎస్పి శరత్ చంద్ర పవర్ అదనపు కలెక్టర్ డేవిడ్ ట్రైనింగ్ కలెక్టర్ పింకేష్ కుమార్ మహబూబాబాద్ తొర్రూరు ఆర్డీవోలు కొమరయ్య రమేష్ జిల్లా అధికారులు తాసిల్దారులు మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు .



## ముస్తాబైన సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహ ప్రతిష్ట

**డోర్నకల్, మార్చి 4 (మనం న్యూస్) :** డోర్నకల్ మండలంలోని వెన్నారం గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో మండలంలోని మొట్టమొదటిగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ ప్రతిష్ట ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈ విగ్రహ ప్రతిష్టకు ముఖ్య అతిథులుగా నియోజకవర్గ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యా నాయక్, ఎంపీ మాలోత్ కవిత, తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎంవి రమణ వస్తున్నట్లు గ్రామ గౌడ సంఘం తెలిపారు. విగ్రహ ఆవిష్కరణ అనంతరం మహా అన్నదాన కార్యక్రమం ఉంటుందని తెలిపారు.స్వర్గీయ బోయినపల్లి గోపయ్య జ్ఞాపకార్థంగా ఆయన కొడుకులు బోయినపల్లి వెంకన్న,బోయినపల్లి నాగేశ్వరరావు విగ్రహ ప్రతిష్టకు సహకరించినందుకు గౌడ సంఘం తరపున ధన్యవాదాలు తెలిపారు.

# మండలాల ఏర్పాటుకు న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో పాదయాత్ర

## ముఖ్యఅతిథిగా జిల్లా పరిషత్ చైర్మన్ కోరం కనకయ్య




**ఇల్లందు మార్చి 04 (మనం న్యూస్):** ఇల్లందు సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఇల్లందు మండల కార్యదర్శి అధ్యక్షతన శనివారం మర్రిగూడెంలో ఏర్పాటుచేసిన సభలో ప్రత్యేక ఆహ్వానితులుగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిషత్ చైర్మన్ కోరం కనకయ్య. సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునూరి మధు. లు పాల్గొని కోమరారం బోడు మండలాలుగా ఏర్పాటు చేయాలని ఇల్లందు రెవెన్యూ డివిజన్ గా ప్రకటించాలని న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో ఇల్లందు మండలం మర్రిగూడెం గ్రామంలో పాదయాత్ర ను జిల్లా పరిషత్తు చైర్మన్ కోరం కనకయ్య ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ కొమరారం,బోడు ను మండలాలుగా ప్రకటించాలని అలాగే ఇల్లందును రెవెన్యూ డివిజన్ గా ప్రకటించాలని కోరారు.పూర్తిఆదివాసి,గిరిజనులు నివసించే ఈ ప్రాంతాలను మండలాలుగా ప్రకటిస్తే ప్రజాఅభివృద్ధి కి ఉపయోగం ఉంటుందని వివరించారు. అన్ని అర్హతలున్నప్పటికీ మండలాలుగా ఏర్పాటు చేయకపోవడం సరైనది కాదని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ప్రజాభిప్రాయం మేరకు మండలాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈపాదయాత్ర నేడు మర్రిగూడెం లో నుంచి ప్రారంభమై ఇల్లందు 9న చేరుకుంటుందని వరకు అలాగే 7న కొమరారం బహిరంగ సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి సర్పంచ్ లు చింతా రజిత, మోకాళ్ల కృష్ణ, బానోతు సంతు, సరోజిని, వాంకుడోతు టి పి టి ఎఫ్ జిల్లా నాయకులు బాలు,న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి తుపాకుల నాగేశ్వరరావు, మండల కార్యదర్శి పొడుగు నర్సింహా రావు, మోతీలాల్, మిట్టపల్లి నాగేశ్వరరావు, చిరంజీవి, నాయకులు గొగ్గల రాజు, మేకల వినోదు, మంగ్య, చింత నరసింహారావు, కల్తి వెంకటేశ్వర్లు, రామచంద్రు, కల్తి సీతారాములు, రామస్వామి ,జటంగి వెంకన్న, తుడుం దెబ్బ జిల్లా కార్యదర్శి వసంతరావు, దేవుడా, అంజయ్య, కాంతారావు, న్యూడెమోక్రసీ పంచాయతీ మండల,పంచాయితీ, గ్రామ నాయకులు ప్రజలు పాల్గొన్నారు.



## ప్రీతి ఆత్మకు శాంతి చేకూరాలని బీజేపీ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ

**మహబూబాబాద్ టౌన్, మార్చి 4 (మనం న్యూస్) :** మహబూబాబాద్ టౌన్ నెహ్రూ సెంటర్లో బిజెపి పార్టీ ఆధ్వర్యంలో బస్టాండ్ సెంటర్ నుంచి నెహ్రూ సెంటర్ వరకు కొవ్వొత్తుల ర్యాలీ గిరిజన బిడ్డ డాక్టర్ ప్రీతి నాయక్ ఆత్మకు శాంతి చేకూరాలని దీనికి కారణమైన చర్య తీసుకోవాలని బిజెపి నాయకులు నిరసన చేపట్టారు టిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో ఆడపిల్లలకు రక్షణ లేకుండా పోయిందని సైఫ్ ఆగడాలకు హద్దు లేకుండా పోయిందని వాపోయారు ఈ హత్యకు కారణం చేస్తుందని తనకు ఆరోగ్యం బాగాలేక హాస్పిటల్ లో ఉన్నాడని డ్రామాలాడుతుందని బిజెపి టౌన్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ వెల్లడించారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రామచంద్రరావు టౌన్ ప్రెసిడెంట్ కాపుల శ్రీనివాస్ మహిళా మోర్చా అధ్యక్షురాలు హిందూ భారతి వర్షాపద్మ రేష్మ రేణుక సరోజ లలిత ప్రవీణ స్వాతి నాయక్ యశ్వంత్ పాల్గొన్నారు

# ఎస్టీ బాలికల వసతి గృహంలో న్యాయ చైతన్య సదస్సు



**ఇల్లందు, మార్చి 4(మనం న్యూస్) :** ఇల్లందు ఎస్టీ బాలికల వసతి గృహంలో శనివారం న్యాయ చైతన్య సదస్సు కార్యక్రమాన్ని ఇల్లందు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ జె ముఖేష్ అధ్యక్షతన నిర్వహించారు ఈ సందర్భంగా జడ్జి జె ముఖేష్ విద్యార్థినిలతో మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర హైకోర్టు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్టు ఆదేశాల మేరకు అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని శనివారం ఎస్టీ బాలికల వసతి గృహంలో న్యాయ చైతన్య సదస్సు ఏర్పాటు చేయడం జరిగిందని ప్రస్తుత సమాజంలో మహిళలు , బాలికలు ఎదుర్కొంటున్న సమస్యలు ,చట్టాల గురించి అవగాహన కల్పించినారు. న్యాయ సేవ సహాయం ఎలా పొందాలి. ఒకవేళ న్యాయవాదిని పెట్టుకునే ఆర్థిక స్తోమత లేనప్పుడు ఎవరిని కలవాలి. తమ అభ్యర్థనను ఎలా తెలుపుకోవాలి అనే అంశాలను బాలికలకు కూలంకషంగా విషాధికరించినారు. అదేవిధంగా వసతిగృహంలో విద్యార్థినులకు అందే సదుపాయాలు మెనూ ప్రకారం సక్రమంగా అందుతున్నాయా అడిగి తెలుసుకున్నారు. ఏదైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని విద్యార్థులకు సూచించినారు. ఇల్లెందు బార్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ బి.రవికుమార్ నాయక్ , జాయింట్ సెక్రటరీ కీర్తి కార్తిక్, సీనియర్ న్యాయవాదులు పి .బాలకృష్ణ, బి ఊర్మిళ, కే ఉమామహేశ్వరరావు బి. వినయ్ ఎం. వీరేంద్ర న్యాయవాదులు వివిధ చట్టాలపై ప్రసంగించినారు. అదేవిధంగా ఎస్టి బాలికల హాస్టల్ వార్డెన్ , హెచ్ఎం , టీచింగ్ నాన్ టీచింగ్ సిబ్బంది . కోర్టు సిబ్బంది స్వామినాథం, ఉపేందర్ పాల్గొన్నారు.

## సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో మహిళ కార్మికులకు ఆటల పోటీలు



**ఇల్లందు మార్చ్ 04 (మనం న్యూస్) :** ఇల్లందు సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో మహిళా కార్మికులకు ఆటల పోటీలు నిర్వహించారు. మార్చి –8 న నిర్వహించబడే అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల సందర్భముగా శనివారం మహిళా ఉద్యోగులకు, ఉద్యోగుల కుటుంబాల మహిళలకు సేవా సభ్యులకు ఆటల పోటీలను జి.యం కార్యాలయంలో స్థానిక సింగరేణి పాఠశాల ఆవరణలో నిర్వహించారు.ఈ సందర్భంగా మహిళలకు బాల్–ఇన్ బకెట్, బాంబ్ ఇన్ సిటీ బాల్ షూటింగ్ ఆటలు నిర్వహించారు. ఈ పోటిలలో గెలుపొందిన విజేతలకు అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజున బహుమతులు ఇవ్వడం జరుగుతుందని యాజమాన్యం తెలిపింది. ఈ కార్యక్రమంలో సీనియర్ పర్సనల్ అధికారి సాయి స్వరూప్, పి.ఇ.టి. వీరభద్రయ్య, పి.ఎస్.ఇంచార్జి హెడ్ మాస్టర్ సంగాల సుధాకర్, సేవా కార్యదర్శి విజయ, మహిళా ఉద్యోగులు, సేవాసమితి. సేవా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.